

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

# ఓటర్ల తొలగింపును క్షేత్రస్థాయిలో పరిశీలించిన కలెక్టర్



**సంగం సెప్టెంబర్ 4 ప్రభాతవార్త** ఎన్నికల సంఘం ఆదేశానుసారం ప్రతి నియోజకర్గంలో తొలగించిన ఓట్లను ర్యాండంగా రివెరిఫికేషన్ చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ హరినారాయణ తెలిపారు. మండలంలోని పడమటిపాళెం గ్రామంలో ఓటర్ల తొలగించిన విషయంపై క్షేత్రస్థాయిలో ఆయన పరిశీలించారు. తొలగింపు ప్రక్రియ సక్రమంగా చేశారా లేదా అన్న విషయం పూర్తి స్థాయిలో పరిశీలిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని ప్రతి నియోజకర్గంలో తొలగించిన బడిన ఓటర్ల ఇంటి వద్దకు వెళ్లి తనీఖి చేసినట్లు తెలిపారు. ఓటర్ల వివరాలు రికార్డులు భద్రతగా ఉంచాలని అధికారులకు సూచించారు. ఈకార్యక్రమంలో ఆయన వెంట తహసిల్దార నాగరాజు తదితరులు పాల్గోన్నారు.

# మహిళలను వేధిస్తే శిక్ష తప్పదు



**నెల్లూరు క్రైమ్, సెప్టెంబరు4, ప్రభాతవార్త** నగరంలోని స్థానిక ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాల్ నందు ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ తిరుమలేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. స్పందన కార్యక్రమంలో 91 ఫిర్యాదుల అందినట్లు పోలీసు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ కోర్టు నుండి స్వీకరించబడిన వారెంట్లు, తీర్పులను వెంటనే జాప్యం లేకుండా అమలు చేయాలని తెలిపారు. గత పరిచయాలను ఆసరాగా చేసుకొని మహిళలను వేదించడం, బాధలకు గురిచేయడం, బెదిరించే ఫిర్యాదులలో సత్వరమే స్పందించి చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.

రోడ్డు ప్రమాదాలలో సాంకేతిక పరిజ్ఞానం ద్వారా బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, బాధితులకు న్యాయం చేయాలని, వరకట్నపు హత్య, అనుమానస్పంద మరణాలు, మిస్సింగ్ కేసులలో సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి లోతుగా దర్యాప్తు జరిపి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశాలు ఇచ్చారు. వృద్దాప్యంలో తల్లిదండ్రులను బాధలకు గురి చేస్తున్న సమస్యలపై స్పందించి తక్షణమే మావనతా దృక్పధంతో పరిష్కరించమని అధికారులకు తెలిపారు. నమోదు కాబడిన దొంగతనం, తగాదాలు కేసులలో దర్యాప్తు పూర్తి చేసి అలసత్వం లేకుండా ముద్దాయిలపై చర్యలు తీసుకోవానలి ఆయా సిబ్బంది వివరించారు. స్పందన ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి, సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరితగతిన పరిష్కరించి, బాధితులకు న్యాయం చేసేలా ఆదేశాలు జారీ చేశారు. స్పందనలో కుటుంబ కలహాలు, నమోదైన కేసులలో పురోగతి, సైబర్ మోసాలు, ఎంసెట్ కౌన్సెలింగ్ పేరిట మోసం, తల్లిదండ్రులు వేదింపులు, భర్త అత్తారింటి వేదింపులు, భూ ఆస్తి వివాదాలు, నకిలీ పత్రాలు, అధిక వడ్డీలు, ఆన్‌లైన్, అనధికార చీటీలు, ప్రేమ పేరుతో మోసం, ఇతర వివాదాలు, సమస్యల ఫిర్యాదులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఏఎస్పీ(అడ్మిన్), క్రైమ్ హిమవతి, ప్రసాద్, డీటీసీ డీఎస్పీ శిరీష, ఎస్‌బీ సీఐ 1,2 ఆర్ఐ(అడ్మిన్), స్పందన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జనవరి నుంచి పెన్షన్ 3వేలు



**ముత్తుకూరు, సెప్టెంబర్4, ప్రభాతవార్త** ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పాలనలో అర్హులైన అందరికీ పెన్షన్లు పంపిణీ చేయడం వల్ల పెన్షన్ దారుల కళ్లలో ఆనందం చూడటం జరుగుతుందని వ్యవసాయాశాఖా మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి అన్నారు. ముత్తుకూరు మండలానికి సంబంధించి 350పెన్షన్లను స్థానికి మత్స్యకళాశాల ఆడిటోరియంలో నూతన పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తున్నారన్నారు. 2750పెన్షన్లు జనవరిలో 3వేల రూపాయలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. గతంలో సర్వేపల్లి నియోజకవర్గంలో 29,648 సామాజిక పెన్షన్లు ఉండేవని ప్రస్తుతం 40691 మందికి నెలకు 13కోట్ల చొప్పున సంవత్సరానికి 156కోట్లు వెచ్చిస్తున్నామన్నారు. ఇంత పెద్దఎత్తున సంక్షేమ పథకాలు భారతదేశంలోనే మరో రాష్ట్రంలో లేవన్నారు. ఎటువంటి మధ్య వర్తుల ప్రమేయం లేకుండా నేరుగా పెన్షన్ ఇంటికి వచ్చే ఏర్పాట్లు సచివాలయ వాలంటీర్ వ్యవస్థ ద్వారా చేసిన ఘనత కూడా తమదేనన్నారు. గతంలో పెన్షన్ కావాలంటే జన్మభూమి కమిటీల చుట్టూ తిరిగేవారని ఎవరైతే పచ్చ చొక్కా తొడుగుతారో వారికే పెన్షన్లు ఇచ్చేవారన్నారు. అర్హులైన లబ్ధిదారులకి జిల్లా కలెక్టర్ స్థాయి నుండి ఎంపిడివో స్థాయి వరకు ఒక పెన్షన్ మంజూరు చేయాలంటే జన్మభూమిలో సంతకం పెడితేనే ఆ పెన్షన్ మంజూరయ్యేదని, అధికారులు కూడా ఏమి చేయలేక జన్మభూమి కమిటీ దగ్గరకు వెళ్లి చెప్పించుకొండనే పరిస్థితి ఏర్పడుండేదన్నారు. అటువంటి దుస్థితి మన ప్రభుత్వంలో లేదని, ఎవరైత్తే అర్హులైయ్యారు పార్టీకి అతీతంగా పంపిణీ చేస్తున్నామన్నారు. ఎన్నికలు దగ్గర పడటంతో పగటివేషగాళ్లు పార్టీ పై బురద చల్లేందుకు నానా అగచాట్లు పడుతున్నారన్నారు. చంద్రబాబునాయుడు ఒంటరిగా పోటీ చేసే దమ్ములేన మహాకూటమిగా ఏర్పడి ఇరు పార్టీలను కలుపుకుని జగన్మోహన్‌రెడ్డిని ఓడించాలనే ప్రయత్నాలు చేస్తున్నారని అది వారి కలగానే మిగిలిపోతుందన్నారు. సర్వేపల్లి నియోజకవర్గంలో ఎక్కడికి వెళ్లినా మట్టిరోడ్డు అనేది కనపడకుండా అన్నిచోట్ల సిమెంట్ రోడ్లు, డ్రైన్లు, త్రాగు నీరు, వీధి లైట్లు అన్ని ఏర్పాటు చేశామన్నారు. అర్హులైన పేదలకు ఇళ్లస్థలాల ఏర్పాటు, హౌసింగ్‌లు శాన్షన్లు చేయడం జరుగుతుందన్నారు. ప్రజాప్రతినిధులంటే ఓట్లు వేసుకుని ఓటర్లను వదిలేయడం కాదని వారి బాగోగులు చేసుకునే వారే నాయకులని అందుకు నిదర్శనం ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అన్నారు. ఓటర్లను ఓట్లు అడగాలన్నా, ఒక వైసీపీకే చెల్లుబాటు అవుతుందని ఎక్కడికి వెళ్లినా వైసీపీకి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. 2014, 2019లో సర్వేపల్లి ఎమ్మెల్యేగా నన్ను గెలిపించిన సర్వేపల్లి నియోజకవర్గ ప్రజలకు తమ ఇంట్లో ఒక బిడ్డగా నన్ను ఆదరిస్తున్నారని ఆధరణ మరిచిపోలేనని ఆయన తెలిపారు. పొదలకూరు మండలం పర్యటనకు వెళ్లినప్పుడు మంచంలో కదలేని వ్యక్తి అయ్యా నాకు పెన్షన్ రావడంలేదని చెప్పడంతో మనస్సు కలిచివేసిందని వెంటనే అధికారులతో వారికి వెంటనే నా చేతులతో పెన్షన్ అందించినప్పుడు వారి కళ్లలో ఆనందం వెలకట్టలేనిదన్నారు. మండలంలో ఎవరైనా అర్హులై పెన్షన్ రానివారు ఉంటే వారికి వెంటనే పెన్షన్ వచ్చేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మెట్టా విష్ణువర్ధన్‌రెడ్డి, ఎంపీపీ గండవరం సుగుణ, నాయకులు, నెల్లూరు శివప్రసాద్, సర్పంచ్‌లు ఆలపాక సీనయ్య, మునుకూరు జనార్ధన్‌రెడ్డి, లక్ష్మీ, ప్రతాప్, విజయ్, కృష్ణవేణి, జడ్పిటిసి బందెల వెంకట రమణయ్య, కోఆప్షన్ సభ్యులు జమీల్, మామిడాల శ్రీనివాసులు, అగ్ని, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# స్పెషల్ డ్రైవ్‌లో ట్రాఫిక్ డీఎస్పీ

**నెల్లూరు క్రైమ్, సెప్టెంబరు 4, ప్రభాతవార్త** నెల్లూరు నగరంలోని పలు కూడలిలో సోమవారం ట్రాఫిక్ డీఎస్పీ సుభాన్ భాషా ఆధ్వర్యంలో ట్రాఫిక్ సబ్ ఇన్‌స్పెక్టర్ శివశంకర్ వాహనాలు తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా గతంలో చలాన్లు విధించిన వాటికి చెల్లించకుండా తిరుగుతున్న వాహనాలను గుర్తించి ఆ



యజమానులకు అవగాహన కల్పించారు. వాహనం నడిపేటప్పుడు సరైన పత్రాలతో పాటు హెల్మెట్‌ను ధరించాలని తెలిపారు. డ్రైవింగ్ లైసెన్సు లేకుండా పిల్లలకు వాహనాలను ఇవ్వడం చట్టరీత్యా నేరమని పేర్కొన్నారు. మద్యం తాగి వాహనం నడపడం కూడా నేరమని అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ తనిఖీలలో ట్రాఫిక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బట్టేపాడు వృద్ధురాలి దారుణ హత్య

**ఆత్మకూరు, సెప్టెంబర్4, ప్రభాతవార్త:** ఆత్మకూరు మండలం బట్టేపాడు గ్రామంలో సోమవారం ఉదయం దేశిరెడ్డి నీలమ్మ అనే వృద్ధురాలు దారుణ హత్యకు గురైంది. స్థానికులు , పోలీసులు తెలిపిన వివరాల మేరకు గ్రామానికి చెందిన దేశిరెడ్డి నీలమ్మ(70) ఇంట్లో నిద్రిస్తుండగా ముఖంపై దిండుపెట్టి చంపినట్లు ఆనవాళ్ళు ఉన్నాయన్నారు. బీరువాలో ఉన్న నగదు, బంగారం దొంగిలించినట్లు తెలిసిందన్నారు. ఉదయం విగతజీవిగా పడి ఉన్న నీలమ్మను గుర్తించి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సంఘటనా స్థలాన్ని డియస్పీ ఎన్.కోటారెడ్డి, సిఐ జి.వేణులు పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# సర్వేపల్లిలో 40 వేల పెన్షన్లకి 156 కోట్లు పంపిణీ

**పొదలకూరు సెప్టెంబర్ 4 ప్రభాతవార్త** సర్వేపల్లి నియోజకవర్గంలో 40 వేల 691 మందికి ప్రస్తుతం నెలనెల పెన్షన్లు పంపిణీ చేస్తున్నారనిర ఇందుకు నెలకు 13 కోట్ల రూపాయాలు చొప్పును ఏడాదికి156 కోట్ల రూపాయాలు పెన్షన్లు ఇస్తున్నట్లు రాష్ట్ర వ్యవసాయశాఖా మం త్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పేర్కున్నారు. పొదలకూరు మండలంలో వైఎస్ఆర్ పెన్షన్ పధకంలో భాగంగా కొత్తగా మంజూరు అయిన పెన్షన్లు సోమవారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో లబ్దిదారులకు ఆయన పంపీణి చేశారు. గత ప్రభుత్వంలో పెన్షన్ తీసుకోవాలంటే ఎవ్వరోఒకరు మరణిస్తేనే కొత్తవారికి పెన్షన్ వచ్చే పరిస్థితి వచ్చేదని అన్నారు. గతంలో చంద్రబాబునాయుడు ఎన్నికల కి ముందు ఎన్నో హామిలు ఇచ్చారని అయితే అధికారంలోకి వచ్చిన తరువాత వాటిని అమలు





చేయలేదని అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి రాకముందు ఇచ్చిన హామిలన్ని అధికారంలోకి వచ్చేక అమలు చేసి మాట నిలబెట్టుకున్నారని అన్నారు. మీకు నాపాలనలో మేలు జరిగిందని బావిసే _నే తనకు ఓటు వేయండని కోరే దమ్మున్న ఏకైక ముఖ్యమంత్రి రాష్ట్రంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఒక్కడేనని పేర్కున్నారు. ఏదో విధంగా జగన్‌మోహన్‌రెడ్డిని ఓడించాలని బిజెపితోనో జనసేనాతో కలుద్దామా ,మరో ద్వందహామిలు ఇచ్చి ప్రజలను మభ్యపెట్టాలనే యోచనలో ప్రస్తుతం చంద్రబాబుకు ఉండే ఆలోచనలు అని అన్నారు. సర్వేపల్లి నియోజకవర్గంలో వైఎస్ఆర్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత గతంలో ఎన్నడు జరగని అభివృద్ధి జరిగిందని గతంలో పనిచేసిన శాసనసభ్యులు తేలేనన్ని నిధులు తాను తెచ్చానని సర్వేపల్లి అభివృద్ధికి నిరంతరం పాటు పడతానని అన్నారు. అర్హతే ప్రామాణికంగా వయో వృద్దులు దివ్యాంగులు, వితంతువులకు ఒకటోతేది సూర్యోదయం కాకముందే కోడి కుయ్యకముందే అవ్వా తాతలకు ఫించను అందిస్తున్న ఘనత ఒక్క జగన్‌మోహన్‌రెడ్డి కే సాధ్యమైందని అన్నారు. ఈకార్యక్రమంలో మండల ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గోన్నారు.

# జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి విశేష స్పందన

**ఆత్మకూరు, సెప్టెంబర్4, ప్రభాతవార్త:** ఆత్మకూరు పట్టణంలోని ఆర్‌డిఓ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఎం.హరినారాయణన్ సోమవారం జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆత్మకూరు డివిజన్ పరిధిలోని లబ్ధిదారులు వందలాదిమంది హాజరై తమ సమస్యలను అర్జీల రూపంలో అందజేశారు. ఈకార్యక్రమానికి విశేష స్పందన లభించింది. ఉదయం 10.15గంటలకు ప్రారంభమై మధ్యాహ్నం 2.45గంటల వరకు కలెక్టర్ ఈకార్యక్రమాన్ని నిర్వహించారు. సుమారు నాలుగున్నర గంటల పాటు కలెక్టర్ హరినారాయణన్ ఎంతో ఓర్పుతో ప్రజల సమస్యలను సావదానంగా వింటూ వారు ఇచ్చిన అర్జీలకు పరిష్కార మార్గం చూపుతూ సూచనలు అందించారు. పలు అర్జీలకు నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అర్జీదారుడు సంతృప్తిచెందే విధంగా అధికారులు పరిష్కార మార్గాలను చూపాలని సూచించారు. కొంతమంది అర్జీ దారులు తాము సమర్పించిన అర్జీలకు గడువు ముగియకుండానే మళ్ళీ స్పందన



కార్యక్రమానికి వచ్చి అర్జీలు అందజేస్తున్నారని అలాంటి వారు అర్జీపరిష్కారానికి నిర్ణయించిన గడువు వరకు వేచి చూడాలని ఆయన తెలిపారు. అలాంటి సమస్యలు పరిష్కారం కాకపోతే తనను కలవమని సూచించారు. ఒక వికలాంగుడు అర్జీ ఇవ్వడానికి కలెక్టర్ వద్దకు వెళ్ళాడు. అతనితో కలెక్టర్ మాట్లాడిన తీరు వికలాంగునికి ఎంతో సంతృప్తినిచ్చింది. మొత్తంగా ఆత్మకూరు డివిజన్ స్థాయిలో కలెక్టర్ హరినారాయణన్ నిర్వహించిన జగనన్నకు చెబుదాం కార్యక్రమం మంచి ఫలితాలను ఇచ్చిందని అర్జీలు దారులు కొందరు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో ఆత్మకూరు ఆర్‌డిఓ



కరుణకుమారి, డియస్పీ ఎన్.కోటారెడ్డి, మున్సిపల్ కమీషనర్ నాగేశ్వరరావ్, ట్రాన్స్‌కో, ఎక్సైజ్, వైద్యశాఖ, ఐసిడిఎస్ ,డివిజన్ పరిధిలోని అధికారులు పాల్గొన్నారు.

# అర్జీలను సంతృప్తికర స్థాయిలో పరిష్కరించాలి

**నెల్లూరు అర్బన్, సెప్టెంబరు 4, ప్రభాతవార్త** జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి ప్రజల నుంచి అందే అర్జీలు మళ్లీ మళ్లీ పునరావృతం కాకుండా సంతృప్తికర స్థాయిలో సకాలంలో పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ ఆర్.కూర్మనాథ్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం నెల్లూరు నగరంలోని కలెక్టరేట్ తిక్కన ప్రాంగణంలో జాయింట్ కలెక్టర్ ఆర్.కూర్మనాథ్, డీఆర్వో వెంకట నారాయణమ్మ, జడ్పీ సీఈఓ చిరంజీవితో కలిసి జగనన్నకు చెబుదాం కార్యక్రమం నిర్వహించి వివిధ ప్రాంతాల ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ సంబంధిత శాఖల జిల్లా అధికారులు జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో వచ్చే అర్జీలపై ప్రత్యేక



దృష్టి సారించాలని ఒక సారి వచ్చిన అర్జీ మళ్లీ మళ్లీ రాకుండా సమస్యను పరిష్కరించేలా సత్వరమే చర్యలు తీసుకోవాలని సూచించారు. కొన్ని ప్రభుత్వ శాఖల్లో పరిష్కరించిన అర్జీలు మరలా వస్తున్నాయని, అలా మరలా వస్తున్న పరిష్కరించిన అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి సంబంధిత అర్జీదారులను పిలిపించి పరిష్కారం చేయగలిగినవి చేయాలని లేని పక్షంలో ఎందువలన పరిష్కారం చేయలేకపోతున్నామో స్పష్టంగా వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మెప్మా, ఐసీడీఎస్ పీడీలు రవీంద్ర, హేన సుజన, ఐటీడీఏ పీవో మందా రాణి, సమగ్ర, శిక్ష ఏపీసీ ఉషారాణి, సోషల్ వెల్ఫేర్ డీడీ రమేష్, జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి వెంకటయ్య, సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏడీ హనుమాన్ ప్రసాద్, డీటీ డబ్ల్యూఓ పరిమళ, జిల్లా రిజిస్ట్రార్ బాలాంజనేయులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# అత్యంత వైభవంగా అంకమ్మతల్లి గ్రామోత్సవం





**కందుకూరు, సెప్టెంబర్4, ప్రభాతవార్త** శ్రీశ్రీశ్రీ అంకమ్మతల్లి దేవాలయ ఆలయ నిర్మాణం ఉమ్మడి ప్రకాశం జిల్లాలోనే ఒక అద్భుత ఘట్టం. ఆధ్యాత్మిక చరిత్రలోనే ఒక సువర్ణ అధ్యాయం. కందుకూరు శాసనసభ్యులు మానుగుంటు మహీధర్‌రెడ్డి సత్సంకల్పంతో కందుకూరు పట్టణంలో ఉన్న మహా మహిమాన్విత మాతశ్రీ అంకమ్మతల్లి దేవాలయ నిర్మాణాన్ని అద్భుతంగా, అమేయంగా నిర్మించాలనే సదుద్దేశంతో భక్తులకు పిలుపునిచ్చిన నేపథ్యంలోనే కోట్లాది రూపాయలు విరాళాల వరద పారడం ఒక చరిత్రగా చెప్పవచ్చు. స్కందపురిని ఆధ్యాత్మికపురిగా తీర్చిదిద్దాలనేటువంటి మహీధర్‌రెడ్డి సదాశయానికి తోడుగా భక్తుల విరాళాలు ఇచ్చి స్పందించిన తీరు పరమానందకరం. వెరసి అంకమ్మతల్లి దేవాలయ నిర్మాణం రూపుదిద్దుకున్న విధానం ఒక నూతన అధ్యాయంగా చెప్పవచ్చు. రెండు రాష్ట్రాలలోని అమ్మవారి దేవాలయాలలో పూర్తి రాతితో కట్టినటువంటి దేవాలయంగా శ్రీ అంకమ్మతల్లి దేవాలయం కీర్తి కండూతిని మూటగట్టుకుంది. ఎంతో ప్రతిష్టాత్మకంగా పనిలో ఎక్కడా రాజీ పడకుండా అద్భుత శిల్పకళా సౌందర్యం ఉట్టిపడే ఈ దేవాలయాన్ని నిర్మించడం కందుకూరు ప్రజలకు ఒక వరంగా చెప్పక తప్పదు. కందుకూరు అంటేనే అంకమ్మతల్లి దేవాలయం. అంకమ్మతల్లి దేవాలయం అంటే కందుకూరు లో ఒక ల్యాండ్ మార్కుగా తీర్చిదిద్దినటువంటి ఘనత ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డిది.

ఈ దేవాలయంలో అమ్మవారి విగ్రహ ప్రతిష్ట నభూతో న భవిష్యత్తు అన్న చందంగా జరగనుండడం భక్తులకు మహాదానందాన్ని సంభ్రమాశ్చర్యాలను కలిగిస్తున్నది అనుటలో ఎలాంటి అతిశయోక్తి లేదు.

**అమ్మవారి విగ్రహ ప్రతిష్ట...పూజాది కార్యక్రమాల వివరాలు.......**

5వ తేదీ మంగళవారం ఉదయం 8గంటలకు యాగశాల ప్రారంభం, హోమముభక్తులకు తీర్ధప్రసాద వితరణ చేయ సంకల్పించాఉ. 6వ తేదీ బుధవారం ఉదయం 8గంటలకు చండీయాగం, అనంతరం భక్తాదులకు తీర్ధప్రసాద వితరణ, 7వ తేదీ గురువారం ఉదయం 10:47 నిమిషాల నుండి మధ్యాహ్నం 1:30నిమిషాల మధ్య శ్రీశ్రీశ్రీ అంకమ్మతల్లి అమ్మవారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం అత్యంత వైభవంగా, కన్నుల పండుగగా భక్తుల నడుమ జరుగును. ఇదేరోజు దాదాపు 20వేల మందికి పై చిలుకు భక్తులకు అమ్మవారి ప్రసాద వితరణ జరగనుంది. ఈ కార్యక్రమంలో భక్తాదులు విరివిగా పాల్గొని అమ్మవారిని సేవించి తరలించవలసినదిగా ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు.



## సలీమ్‌కు మాతృ వియోగం



**నెల్లూరుటౌన్, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త:** నూరుబాషా, దూదేకుల ముస్లీం బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు షేక్ సలీమ్ ఇటీవల స్వర్గస్తులైనారు. ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్‌రావు సోమవారం నెల్లూరు శాంతినగర్‌లోని సలీమ్ ఇంటికి వెళ్లి ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సలీం కుటుంబసభ్యులకు మనోధైర్యం కల్పించాలని, ఆమె మృతి పట్ల ప్రగాఢ సాను భూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం మాజీ అధ్యక్షులు దేవరాల సుబ్రహ్మణ్యం, వైసీపీ నాయకులు హరిబాబుయాదవ్, గవర్నమెంట్ హాస్పిటల్ అసోసియేట్ ప్రొఫెసర్ ఆర్థోపెడిక్ డాక్టర్ మస్తాన్ బాషా, నూరుబాషా సంఘం నాయకులు బాబర్‌జాన్, హుస్సేన్‌బాషాసాహెబ్, ఖాజావలీ, యూత్ అధ్యక్షులు షేక్ మస్తాన్, షరీఫ్, మౌలాలి, సందానీ, అంకయ్య, శ్రీనివాసనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## స్పందన అర్జీలపై నిశిత పరిశీలన



**కోవూరు , సెప్టెంబర్ 4 ప్రభాతవార్త :** స్పందన కార్యక్రమానికి వచ్చే అర్జీల పరిష్కారంపై మండలస్థాయి అధికారులు ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. ఈ మేరకు సోమవారం పీటర్‌సన్ కాలువ ఆక్రమణ కారణంగా వర్షాకాలంలో తాము అనేక ఇబ్బందులు పడుతున్నామంటూ కోనమ్మతోట వాసులు స్పందనలో అర్జీలు సమర్పించారు. ఈ అర్జీకి సంబంధించి తగు పరిష్కారాన్ని పరిశీలించేందుకు కోవూరు తహసీల్దార్ ఎం. పద్మజ, ఎంపీడీవో శ్రీహరి, ఇరిగేషన్ ఏఈ వెంకటేశ్వర్లు ఈ కాలువను పరిశీలించారు. గత సంవత్సరాల క్రితమే ఈ కాలువ పూర్తిగా ఆక్రమణకు గురైందని అధికారుల పరిశీలనలో వెల్లడైంది. ఈ మేరకు ఆ ప్రాంతవాసులతో మాట్లాడి పూర్తి నివేదికను జిల్లా కలెక్టర్ పంపుతున్నట్లు ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్వేయర్ శ్రీనివాసులురెడ్డి, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రమణయ్య, గ్రామ రెవెన్యూ అధికారులు , పోలీసులు ఉన్నారు.

## ఉదయగిరి వైసిపి కన్వీనర్‌గా ఓబుల్‌రెడ్డి



**ఉదయగిరి సెప్టెంబర్ 4 ప్రభాతవార్త:** నియోజకవర్గ కేంద్రమైన ఉదయగిరి మండల కన్వీనర్‌గా గానుకపంటపల్లి ఓబుల్‌రెడ్డిని నియమిస్తు నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి ఉత్తర్వులు జారి చేశారు. పార్టీ ప్రకాశాళనలో భాగంగా మండలంలో పని తీరు మెరుగు పరచుకునే విధంగా అందర్నికలుపుకొని పోయే స్వభావం కలిగిన ఓబుల్‌రెడ్డిని వైసిపి మండల కన్వీనర్ గా నియమించడం సుభపరిణామమని వైసిపి నాయకులు హర్షం వ్యక్తం చేశారు. మండల విద్యాశాఖాధికారిగా గతంలో పనిచేసిన ఓబుల్‌రెడ్డి ప్రస్తుతం రాజకీయాలలో చురుకైన పాత్ర పోషిస్తు కొండాయపాళెం పంచాయితీ ప్రెసిడెంట్‌గా ప్రజల మనన్నలు పొందారని మేకపాటి రాజగోపాల్‌రెడ్డి తెలిపారు. మేకపాటి సొదరులు తనపై నమ్మకం ఉంచి వైసిపి మండల కన్వీనర్‌గా బాధ్యతలు అప్పగించినందకు వారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుతున్నట్లు ఓబుల్‌రెడ్డి తెలిపారు. 2024 ఎన్నికలలో వైసిపి పార్టీ విజయానికి శక్తివంచనలేకుండా కృషి చేస్తానని తెలిపారు.

## గ్యాస్ రాయితీని అందరికి వర్తింపజేయాలి



**కోవూరు, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం ఉజ్వల గ్యాస్ యోజన వినియోగదారులకు ప్రకటించిన 400 రూపాయలు రాయితీని గ్యాస్ వినియోగదారులందరికీ వర్తింజేయాలని జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లురెడ్డి అన్నారు. కోవూరులోని టీడీపీ కార్యాలయంలో సోమవారం ఏరానపటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎల్‌పీజీ వినియోగదారులు కోటి యాభైలక్షల మంది ఉన్నారని, వారిలో ఉజ్వల పథకం కింద కేవలం 5 లక్షల మంది మాత్రమే ఉన్నారన్నారు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన 400 రూపాయల తగ్గింపు కేవలం 3.4 శాతం మందికి మాత్రమే ప్రయోజనం కలుగుతుందన్నారు. 2014లో గ్యాస్ ధర రూ. 410 ఉంటే నేడు 1150 కి చేరిందన్నారు. ఎన్డీఏ పాలనలో గ్యాస్ ధర 3 రెట్లు పెరిగిపోయిందన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ఈ రాయితీ విషయంలో పునరాలోచించి ఎల్‌పీజీ వినియోగదారులందరికీ ఈ రాయితీని వర్తింపజేయాలన్నారు. ఇప్పటికే కరెంటు ఛార్జీల పెరుగుదల వలన పేద, మధ్యతరగతి ప్రజలపై మోయలేని భారం పడిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పెంచిన విద్యుత్ ఛార్జీలను తగ్గించాలని డిమాండ్ చేశారు. 2024లో టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తామని చంద్రబాబు నాయుడు ప్రకటించారన్నారు. రాష్ట్రంలోని మహిళలు టీడీపీని ఆశీర్వదించి చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రి చేయాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు శివకుమార్, గోపాల్, విజయ్, రమణయ్య, బాబు, ఎస్‌కే నసీర్, మురళీ, శ్రీహరి, రియాజ్, వినయ్, కిరణ్, తదితరులు ఉన్నారు.

## విద్యార్థులు కృత్రిమమైన ఆకర్షణకు లోను కావద్దు




**కోవూరు , సెప్టెంబర్ 4 ప్రభాతవార్త :** నేటి తరం ఇంజనీరింగ్ విద్యార్థులు కృత్రిమమైన ఆకర్షణకు లోను కాకుండా ఏకాగ్రతతో చదవాలని ప్రముఖ మానసిక శాస్త్రవేత్త వ్యక్తిత్వ వికాస నిపుణులు సీహెచ్ రమేష్‌బాబు తెలిపారు. కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం 2023-24 విద్యాసంవత్సరానికి సంబంధించి నూతన ప్రథమ సంవత్సరం బీటెక్ విద్యార్థులకు ఓరియెంటేషన్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంజనీరింగ్ విద్య అంటే యాంత్రికమైన బట్టీ పట్టి పరీక్షలు రాసి మార్కులు, ర్యాంకులు సాధించే విధానం కాదన్నారు. ప్రతి విద్యార్థి నూతనమైన సృజనాత్మక ఆలోచన విధానాన్ని అలవరుచుకోవాలన్నారు. ప్రస్తుతం సమాజంలో త్వరితగతిన అభివృద్ధి చెందుతున్న సాంకేతికతపై ఎప్పటికప్పుడు పట్టు సాధించాలన్నారు. కళాశాల కార్యదర్శి సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు వివిధ ఇంజనీరింగ్ సబ్జెక్టుల్లో గత ప్రామాణిక సాంకేతిక గ్రంథాలను చదివే అలవాటు చేసుకోవాలన్నారు. ముఖ్యంగా ప్రతి విద్యార్థి సాంకేతిక నైపుణ్యాలను మరింత విస్తృతం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా వ్యక్తిగత క్రమశిక్షణ, సామాజిక విలువలతో కూడిన ప్రవర్తనను అలవరుచుకోవాలన్నారు. కళాశాల పూర్వ విద్యార్థిని బెంగుళూరుకు చెందిన రెట్రో ప్రాజెక్టు ఛీఫ్ ఆర్కెటిక్ వ్యవస్థాపకురాలు కె. దేవికరెడ్డి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి నాయకత్వ లక్షణాలను చొరవ, ఆత్మ విశ్వాసం వంటి వాటిని పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. తమ రంగంలో పూర్తి అవగాహనతో ముందుకు సాగాలని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ జి. సూబ్బరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ కె. సందీప్‌కుమార్, కళాశాల సంయుక్త కార్యదర్శి పి. శ్రీనివాసులురెడ్డి, కోశాధికారి వై. విజయ్‌శంకర్‌రెడ్డి, కళాశాల డీన్ టీఎల్‌ఎన్ కుమార్ పలు సూచనలు చేశారు. అనంతరం ముఖ్యఅతిథిని శాలువా, బొకేతో కళాశాల యాజమాన్యం సత్కరించి సన్మానం చేసింది. ఈ కార్యక్రమంలో ఏవో సురేష్, లైఫ్ స్కిల్ శిక్షకులు అభిషేక్, విభాగాధిపతులు, అధ్యాపకులు ఉన్నారు.

## నేడు నేదురుమల్లిచే పెనుబర్తిలో గడప,గడపకు మన ప్రభుత్వం



**పెనుబర్తి(రాపూరు), సెప్టంబరు04ప్రభాతవార్త:** మండలంలోని పెనుబర్తి సచివాలయంలో మంగళవారం సాయంత్రం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం తిరుపతి జిల్లా వైసిపి ఆధ్యక్షుడు, రాష్ట కమ్యూనిటీ డెవలప్‌మెంట్ బోర్డు ఛైర్మన్,వెంకటగిరి నియోజకవర్గం వైసిపి సమన్వయకర్త నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి నిర్వహించనున్నట్లు నేదురుమల్లి కార్యలయం ఒక ప్రకటనలో తెలిపింది. ఈ సందర్భంగా రాంకుమార్ రెడ్డి పెనుబర్తి సచివాయం పరిధిలోని పెనుబర్తి, నాగవారి పల్లి గ్రామాలలో ప్రతి ఇంటిని సందర్శించనున్నట్లు తెలిపారు.

## 9వ తేది గుంటూరులో ఎస్‌టీ రాజకీయ భేరి మహాసభ



**రాపూరు, సెప్టంబరు04ప్రభాతవార్త:** ఈ నెల 9వ తేది శనివారం గుంటూరులో జరిగా గిరిజన రాజకీయ భేరి మహా సభను జయప్రదం చేయాలిన రాపూరు మండల గిరిజన ఉద్యోగసంఘాల నాయులు రాపూరు శ్రీనివాసులు, పెంచల నరసయ్యలు కోరారు. ఈ మేరకు వారు సోమవారం రాపూరులోని గిరిజన సంఘ నాయకులను,గిరజన ఉద్యోగులకు ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ మహాసభలో గిరిజనులకు రాజకీయ ప్రాధాన్యత కల్పించడంతో పాటు ఇతర హక్కులపై చర్చించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశానికి గిరిజన నాయకులు ఐకత్యతో ముందుకు వచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు. మండలంలోని వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు,ఉద్యోగులు కూడా ఈ సదస్సుకు హాజరై సభను విజయవంతం చేయాలని కోరారు.

## అలరించిన విద్యార్థినుల నృత్య రూపకాలు




**గంగవరం(కోవూరు ), సెప్టెంబర్ 4 ప్రభాతవార్త :** కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం 2023-24 విద్యాసంవత్సరానికి సంబంధించి నూతన ప్రథమ సంవత్సరం బీటెక్ విద్యార్థులకు ఓరియెంటేషన్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు.ప్రథమ ఇంజనీరింగ్ విద్యార్థుల ఓరియెంటేషన్ డే సందర్భంగా ప్రథమ సంవత్సరం బీటెక్ విద్యార్థులు ప్రదర్శించిన పలు నృత్య రూపకాలు సభను అలరింపజేశాయి. లయబద్ధంగా వారు చేపట్టిన నృత్యరూపకాలు విద్యార్థుల్లో జోష్‌ను నింపాయి. అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులను కళాశాల యాజమాన్యం ప్రత్యేకంగా అభినందించింది.

## వేల్పులగుంట ఉపసర్పంచ్ ఎన్నిక ఏకగ్రీవం

**అనుమసముద్రంపేట, సెప్టెంబర్4, ప్రభాతవార్త:** ఏఎస్‌పేట మండలం వేల్పులగుంట ఉప సర్పంచ్ ఎన్నిక సోమవారం ఏకగ్రీవంగా జరిగిందని ఎంపిడిఒ ఎం.భాస్కర్ తెలిపారు. ఈమేరకు ఉపసర్పంచ్ ఎన్నిక ప్రిసైడింగ్ అధికారిగా కావలి యడవల్లి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఓ.వెంకటేశ్వరరావ్ ఆధ వ్ర్యంలో మండల లక్ష్మిని ఉసర్పంచ్‌గా ఏకగ్రీవంగా ఎంపిక చేసినట్లు ఎంపిడిఒ తెలిపారు.

## పేపర్‌బాయ్‌ను సత్కరించిన జిల్లా ఎపిఎంపిఎ

**చేజర్ల, సెప్టెంబర్4, ప్రభాతవార్త:** చేజర్ల మండలంలో చాలాకాలంగా పేపర్‌బాయ్‌గా పనిచేస్తున్న సుధాకర్, తేజలను పేపర్‌బాయ్ దినోత్సవం సందర్భంగా శాలువాకప్పి ఘనంగా సన్మానించారు. ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఎం.సురేష్ ఆధ్వర్యంలో వారిని సన్మానించారు. అనంతరం సురేష్ మాట్లాడుతూ పొద్దుపొడిచి పొడవకముందే వేకువజామున సూర్యుడికంటే ముందు గానే తలుపుతట్టి పేపర్ వేయడంలో పేపర్ బాయ్ కష్టం అంతా ఇంతా కాదన్నారు. సైకిల్ తొక్కుకుంటూ పొద్దున్నే అతని కోసం ఎదురుచూసేవారు చాలామంది ఉంటారు. పేపర్‌బాయ్ వస్తే బాగుండు పేపర్ ఇస్తే బాగుండు అనే ఆరాటం ప్రతి ఒక్కరిలో మొదలవుతుంది. అటువంటి పేపర్‌బాయ్ దినోత్సవం సందర్భంగా పేపర్‌బాయ్ పడుతున్న కష్టాలను గుర్తించి వారిని సంతృప్తి పరిచే విధంగా అతని సేవలు పదిమందికి తెలిసే విధంగా మన వంతు ప్రయత్నంగా ఈ చిరుసత్కారం చేయడం చాలా సంతోషకరంగా ఉందన్నారు.

## ఆకట్టుకున్న ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు



**కోవూరు , సెప్టెంబర్ 4 ప్రభాతవార్త :** కోవూరులోని శాంతినగర్‌లో ఉన్న రాఘవ ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో సోమవారం ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు కన్నులపండువగా చేపట్టారు ఈ సందర్భంగా చిన్నారులకు చిన్ని కృష్ణులు, రాధ వేషాలు ధరించి ప్రతి ఒక్కరినీ ఆకట్టుకునేలా పాఠశాల యాజమాన్యం ప్రత్యేక చర్యలు తీసుకుంది. పాఠశాల విద్యార్థులు చిన్ని కృష్ణులు, రాధ వేషాలు ధరించి చేపట్టిన నృత్యరూపకాలు తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. పాఠశాల కరస్పాండెంట్ మారుతీ కుమార్ మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికి తీసేందుకు ఇటువంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారుఈ నృత్య రూపకాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ మారుతీకుమార్ ప్రత్యేకంగా అభినందించి ప్రోత్సహించారు. సాంప్రదాయబద్ధంగా ఈ వేడుకలు జరగడం పట్ల తల్లిదండ్రులు కూడా సంతోషం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

## నగరాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతా



**నెల్లూరు సెప్టెంబర్ 4, ప్రభాతవార్త-వైద్యం** రానున్న సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ తిరుగులేని మెజార్టీతో గెలవడం ఖాయమని, ఆ క్షణం నుండే నగరాన్ని సర్వాంగసుందరంగా తీర్చిదిద్దుతానని తెలుగు దేశం పార్టీ మాజీమంత్రి పొంగూరు నారాయణ పేర్కొన్నారు. సోమవారం నగరంలోని తెలుగుదేశం పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయంలో 15వ డివిజను మాజీ కార్పొరేటర్ అంచూరు జానకి, శ్రీనివాసులునాయుడులు నారాయణ సమక్షంలో టీడీపీలో చేరారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ అంచూరు దంపతులు పార్టీలో చేరడంతో నగరంలో టీడీపీ తిరుగులేని శక్తిగా ఎదగనుందన్నారు. వారు పార్టీలో చేరినా వారితో ఇతరులకు ఎలాంటి కొత్త సమస్యలు ఉద్భవించవన్నారు. అందరితో కలిసికట్టుగా పనిచేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో నారాయణ 50వేల చైచిలుకు మెజార్టీతో గెలిచేందుకు ప్రతి కార్యకర్త పనిచేయాలన్నారు. అనివార్య పరిస్థితుల్లో అంచూరు దంపతులు పార్టీకి దూరమైయ్యారన్నారు. వైసీపీ నాయకుల వల్ల ఎంతో టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఎంతో క్షోభని అనుభవించామన్నారు. మొదట అంచూరు దంపతులు భారీ ఎత్తున అభిమానుల మధ్య బైక్ ర్యాలీతో టీడీపీ కార్యాలయానికి చేరుకున్నారు. పొంగూరు నారాయణను అంచూరు దంపతులు గజమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పఠాన్ సాబిర్‌ఖాన్, తాళ్లపాక అనూరాధ, మామిడాల మధు, ఎం విజేతరెడ్డి, కువ్వారపు బాలాజీ, మన్నెం పెంచలనాయుడు, దొడ్డపనేని రాజానాయుడు, బివి లక్ష్మి, తడకపల్లి సుధారాణి, పొత్తూరి శైలజ, నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## సంగంలో జగనన్నకు చెబుదాం



**సంగం సెప్టెంబర్ 4 ప్రభాతవార్త:** సంగం ఎంపిడిఓ కార్యాలయంలో తహసిల్దారు నాగరాజు నేతృత్వంలో జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలోతహసిల్దారు నాగరాజు మాట్లాడుతు ప్రజలకు ఏమైనా సమస్యలు ఉంటే ఈకార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు. సిడిపిఒ జైన్‌కుమారి, ఇఒపిఆర్‌డి రమేష్‌బాబు, ఎంపిఎం విజయలక్ష్మీ, అగ్రికల్చర్ అధికారి శ్రీహరి, హౌసింగ్ ఏఇ ఖరిముల్లా పాల్గొన్నారు.

## బాధ్యతలు చేపట్టిన తహశీల్దార్ లావణ్య



**తోటపల్లిగూడూరు, సెప్టెంబరు4, ప్రభాతవార్త :** ఇటీవల తహశీల్దార్ బదిలీలలో భాగంగా తోటపల్లి గూడూరు తహశీల్దార్‌గా వి.లావణ్య బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేస్తున్న తహశీల్దార్ బదిలీ కావడంతో ఈ నియామకం జరిగింది. ప్రధానంగా మండలంలో రెవెన్యూ సమస్యలు అధికంగా ఉండటం పరిష్కారంలో తరచు ఆలస్యం కావడంతో ఇటీవల నరుకూరులో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో పలువురు నేతలు రెవెన్యూ సమస్యల పరిష్కారంలో జరుగుతున్న జాప్యంపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డికి ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ కోవలో ఇక్కడ పనిచేస్తున్న రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సునీల్‌ను బదిలీ చేయడం జరిగింది. ప్రస్తుతం బాధ్యతలు చేపట్టిన తహశీల్దార్ రెవెన్యూ సమస్యలు పరిష్కరించగలదన్న ఆశాభావాన్ని రైతులు వ్యక్తపరుస్తున్నారు.

## కాకర్లట్రస్ట్ ఆధ్వర్యంలో మహిళలు టైలరింగ్‌లో శిక్షణ



**వింజమూరు, సెప్టెంబర్4, ప్రభాతవార్త:** వింజమూరు పట్టణంలో కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మహిళలకు వృత్తివిద్యా టైలరింగ్ కోర్సుల్లో శిక్షణ అందిస్తున్నారు. వింజమూరు మండల కేంద్రంలో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేసి టైలరింగ్ కోర్సులో 25మంది మహిళలు, బ్యూటీషియన్ కోర్సులో 20మంది శిక్షణ పొందుతున్నారు. బ్యాచ్‌ల వారీగా శిక్షణా తరగులను నైపుణ్యం కలిగిన వారితో శిక్షణనిస్తున్నారు. పేద, మధ్యతరగతి వర్గాల కోసం విఆర్ ఫంక్షన్‌ప్లాజాకు ఎదురుగా ఏర్పాటుచేసిన అన్నక్యాంటీన్ 132వరోజుకు చేరింది. ఎంతో మంది ప్రజల ఆకలిదప్పులను తీరుస్తున్న కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## పవన్‌కళ్యాణ్‌పై వేసిన ఫ్లెక్సీ తొలగింపుపై దోబూచలాడితే ప్రైవేట్ కేసు వేస్తాం



**కావలి, సెప్టెంబరు 4 ప్రభాతవార్త:** జనసేన పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్‌పై వేసిన ఫెక్సీ తొలగింపుపై మున్సిపల్ కమిషనర్ కిరణ్ దోబూచలాడితే ప్రైవేట్ కేసు వేస్తామని జనసేన పార్టీ కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ అళహరి సుధాకర్ హెచ్చరికలు చేశారు. జనసేన పార్టీ అధ్యక్షులు పవన్‌కళ్యాణ్‌ను దత్తపుత్రుడు అంటూ విమర్శిస్తూ వైసిపి నాయకులు పెట్టిన ఫ్లెక్సీని తొలగించడంలో మున్సిపల్ కమిషనర్ నిర్లక్ష్యం వహించడంపై ఆయన కార్యాలయాన్ని సోమవారం జనసేన పార్టీ నాయకులు ముట్టడించారు. ఈ సందర్భంగా అళహరి సుధాకర్ మాట్లాడారు. కావలి ఉదయగిరి బ్రిడ్జి సెంటర్‌లో పవన్‌కళ్యాణ్‌ను విమర్శిస్తూ వైసిపి నాయకులు పెట్టిన ఫ్లెక్సీని తొలగించాలని ఆదివారం వర్షంలో సైతం రోడ్డుపై బైఠాయించి పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. సమస్యను సానుకూలంగా స్పందించి ఆ ఫ్లెక్సీని తొలగించాలని మున్సిపల్ కమిషనర్ కిరణ్‌ను కోరడం జరిగిందన్నారు. అరగంట లేదా గంటలో తొలగిస్తామని కమిషనర్ మాట ఇచ్చారన్నారు. అయితే ఆ ఫ్లెక్సీ తొలగించకపోగా ఆదివారం సిబ్బంది లేరని, అసలే ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి చేస్తున్న గడపగడపలో బిజీగా వున్నానంటూ కమిషనర్ చెప్పసాగారన్నారు. ఈ రోజు కూడా ఆ ఫెక్సీ అలాగే వుండడంతో జనసేన నాయకులతో మున్సిపల్ కమిషనర్ కార్యాలయాన్ని ముట్టడించడం జరిగిందన్నారు. వెంటనే వివాదాలకు కారణమైన ఫ్లెక్సీలను తొలగిస్తారా లేక మేము భూదోపిడీ, మట్టి దోపిడీ అంటూ మేము కూడా ఫ్లెక్సీలను పెట్టి వివాదాన్ని పెంచమంటారా అంటూ కమిషనర్‌ని నిలదీశామన్నారు. గత్యంతరం లేక మున్సిపల్ కమిషనర్ పరిశీలించి ఫ్లెక్సీలను తొలిగించేందుకు చర్యలు చేపడతామని లిఖితపూర్వకంగా తెలిపారన్నారు. సమస్యను పరిష్కరించకపోతే అంతకంతకు పెరుగుతుందని ఎట్టి పరిస్థితులలో మా నాయకుడు పవన్‌కళ్యాణ్‌ను విమర్శించే విధంగా ఫ్లెక్సీలను ఏర్పాటు చేయడం రాజకీయ నీతి కాదని తెలిపారు. అక్కడి నుండి జనసేన నాయకులు ఉదయగిరి బ్రిడ్జి సెంటర్‌లో నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు సమ్మను వెంకట సుబ్బయ్య, ఆలా శ్రీనాథ్, పబ్బా సాయి, రిషి, రఘువర్మ, తిరుమలశెట్టి సుధీర్ తదితరులు పాల్గొన్నారు. పోలీస్ స్టేషన్‌కు తరలింపు...ఉదయగిరి బ్రిడ్జి సెంటర్‌లో నిరసన తెలుపుతున్న జనసేన నాయకులను అరెస్ట్ చేసి కావలి వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌కు పోలీసులు తరలించారు. వారిపై నాన్‌బెయిల్‌బుల్ కేసు నమోదు చేసినట్లు తెలిసింది.

## జన్మభూమి మీద మమకారంతో సహకారం అందించడం అభినందనీయం




**కావలి రూరల్, సెప్టెంబరు 4 ప్రభాతవార్త:** ఎక్కడో దూరాన విదేశాలలో వుంటూ జన్మభూమి మీద మమకారంతో విద్యార్థులకు సహాయ సహకారాలు అభినందనీయమని సహృదయ ఫౌండేషన్ (యుఎస్ఎ) ఛైర్మన్ బిందు తాడివాకను కావలి మున్సిపల్ డిఇ సాయిరాం అభినందించారు. కావలి పట్టణంలోని శ్రీ సాయి ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సహృదయ ఫౌండేషన్ సహకారంతో సోమవారం కావలిలో నివసిస్తున్న శ్రీనివాసరావు, పద్మల కుమారుడు బిటెక్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న సాయిశశాంక్‌కు 7 వేల 500 రూపాయలు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీ సాయి ఛారిటబుల్ ట్రస్ట్ బాధ్యురాలు మాధవి మాట్లాడారు. కరోనా కాలంలో ఇన్‌ఫెక్షన్ వల్ల శ్రీనివాసరావుకు ఒక కాలు తీసివేయడంతో అప్పటి నుండి ఆ కుటుంబం ఆర్థిక బాధతో పిల్లల చదువులు భారంగా మారాయన్నారు. ఈ పరిస్థితిని సహృదయ ఫౌండేషన్ ఛైర్మన్ తాడివాక బిందుకు తెలియజేయడం జరిగిందన్నారు. ఆయన కళాశాల ఫీజు నిమిత్తం ఆర్థిక సహాయం తమ ద్వారా కల్పించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో 2వ వార్డు సచివాలయ పరిపాలనాధికారి సాయితేజ, శ్రీ సాయి ఛారిటబుల్ ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

## బ్రాహ్మణపల్లిలో బాబుష్యూరిటీ- భవిష్యత్‌కు గ్యారంటీ



**కలువాయి సెప్టెంబర్ 4 ప్రభాతవార్త:** మండలంలోని బ్రాహ్మణపల్లి పంచాయితీ నందు బాబుష్యూరిటీ, భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్నిసోమవారం వెంకటగిరి మాజీ శాసనసభ్యులు కురుకొండ్ల రామకృష్ణా లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మహాశక్తి, రైతన్న రథయాత్ర, తదితర కార్యక్రమాలకు సంబంధించి ముద్రించిన కరపత్రాలను రామకృష్ణా చేతులు మీదుగా గ్రామంలో ప్రజలకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతుతెలుగుదేశం పార్టీ అద్యక్షులు నారాచంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు ప్రజలకు రాబోయే రోజులలో తెలుగుదేశంపార్టీ అధికారం చేపట్టిన తరువాత ప్రజలకు పలు సంక్షేమపథకాల ద్వారా అందించబోయే కార్యక్రమాలను వివరించడం జరిగిందని అన్నారు. ఈకార్యక్రమంలో పార్టీ మండలాద ్యక్షులు గోనుగుంట వెంకటేశ్వర్లునాయుడు, క్లస్టర్ ఇన్‌చార్జిలు గడ్డం కిషోర్‌రెడ్డి, జగదల్‌నాయుడు, యూనిట్ ఇంచార్జిలు, విజయ్‌కుమార్‌రెడ్డి, చిల్లకూరు ప్రసాద్, మండల నాయకులు, నరసింహులు, మల్లికార్జున, కలువాయి మహేష్, బ్రాహ్మణపల్లి పార్టీనాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న లేవుట్‌లలో కోట్లరూపాయలు స్కాం



**బుచ్చి సెప్టెంబర్ 4 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీలో జగనన్న లేవుట్‌లలో కోట్ల రూపాయాలు స్కాం జరిగిందని దానిని బయటకు తీయాలని కోవూరు నియోజకవర్గం టిడిపి ఇన్‌చార్చి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి విమర్శించారు.బుచ్చిరెడ్డి పాళెం నగరపాలక పంచాయితీలోని 2 వ వార్డులో జరిగిన విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతు బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీకి సంబందించి 8 లేవుట్లు వేయగా 9 వందల ఇండ్ల స్దలాలలు ఏమాయ్యయని ఆయన ప్రశ్నించారు.లేవుట్‌లకోసం కొనుగోలు చేసిన భూములలో కోట్ల రూపాయాలు స్కాం జరిగిందని విమర్శించారు.వైసిపి నాయకులు ఇండ్ల స్దలం లక్ష రూపాయాల నుండి లక్షాయాభైవేల రూపాయాలు వరకు అమ్ముకున్నారని ఆయన ఆరోపించారు. నగరపాలక పంచాయితీలో కొందరికి పట్టాలు ఇచ్చారు ఇండ్ల స్దలం చూపించలేదు. మరికొందరికి లిస్టులో ఉన్నా ఇండ్ల పట్టా ఇవ్వలేదు. జగనన్న లేవుట్‌లలో ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి కనుసన్నలలోనే ఇది జరిగిందిన ఆయన ఆరోపించారు.పలుశాఖల అధికారులు తమ చేతివాటం చూపించారని ఆయన విమర్శించారు. అర్హులైన వారి మాత్రం ఇండ్ల స్దలం కోసం కార్యాలయాల చుట్టు తిరుగుతుంటే వైసిపి నాయకుల అనుచరులకు మాత్రం (బడాబాబులకు) ఇండ్ల స్దలాలు మంజూరు చేశారని ఆయన ఆరోపించారు.24 వందల మందికి ఇండ్ల స్దలాలు ఇచ్చినట్లు చూపిసు_్తన్నారని, కేవలం 17 వందల మందికి మాత్రమే ఇవ్వడం జరిగిందని అన్నారు. బుచ్చి రెడ్డిపాళెం జగనన్న లేవుట్లలలో జరిగిన 50 కోట్ల రూపాయాలు స్కాం బయటకు తీయాలని ఆయన డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలో టిడిపి అధికార ప్రతినిధి చెముకుల కృష్ణ చైతన్య,కోవూరు మండలం నాయకులు మల్లారెడ్డి,జిల్లా రైతు విభాగం నాయకులు నెల్లూరు ప్రభాకర్‌రెడ్డి, మండల పార్టీ అద్యక్షులు ఎం.వి శేషయ్య, బత్తల హరికృష్ణా,జూగుంట పురుషోత్తమ్,వింజం రామానాయుడు,తాళ్ల నరసింహ స్వా మి,బండ్ల కొండయ్య,కౌన్సిలర్లు తాళ్ల వైష్ణవి,జూగుంట కళ్యాణ్, దుగ్గిశెట్టి హరినాద్‌దళితనాయకులు ఉసు రుపాటి ప్రసాద్,బిసి నాయకులు వల్లూరు శ్రీనివాసులు,దశరద్,పలువురు టిడిపినాయకులు,కార్యర్త_లు పాల్గోన్నారు.

## శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామికి వెండి వస్తువులు బహుకరణ



**బిట్రగుంట, సెప్టెంబరు 4 ప్రభాతవార్త** బోగోలు మండలం కొండబిట్రగుంటలోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో శ్రీవారికి, అమ్మవారికి సోమవారం నెల్లూరుకు చెందిన తూపిరి మధుసూదన్‌రెడ్డి, సునందన దంపతులు వెండి వస్తువుల్ని బహుకరించినట్లు ఆలయ ఇవో అరవ రాధాకృష్ణ తెలిపారు.స్వామి వారికి పంచకట్టు వెండి కవచం, అమ్మవారికి వెండి చీరకట్టు కవచాలు బహుకరించారని తెలిపారు. గతంలో దేవస్థానానికి జనరేటర్, అమ్మవారికి వెండి తామర పుష్పం బహుకరించినందుకు దేవస్థానం తరపున దాతలను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి సభ్యులు ఒట్టూరు మాల్యాద్రి, అరవ తులసీరాం, దేవస్థాన ప్రధాన అర్చకులు ఈపూరు సత్యనారాయణాచార్యులు, వేదగిరి లక్ష్మినరసాచార్యులు, వేదగిరి కళ్యాణచక్రవర్తి చార్యులు పాల్గొన్నారు.

## ఉప విద్యాశాఖాధికారిచే ఉన్నత పాఠశాలలు తనిఖీ



**బిట్రగుంట, సెప్టెంబరు 4 ప్రభాతవార్త** బోగోలు మండలం విశ్వనాధరావుపేట బాలుర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బాలికల ప్లస్ టు ఉన్నత పాఠశాలలను కావలి డిప్యూటీ డిఇవో రఘురామయ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలు తీరు, నాడు-నేడు పథకం కింద జరుగుతున్న పనులను పరిశీలించారు. అనంతరం బాలుర, బాలికల ఉన్నత పాఠశాలలో వేర్వేరుగా ఉపాధ్యాయులతో సమావేశాలు నిర్వహించి విద్యాబోధనపై పలు సూచనలు ఇచ్చారు. విద్యార్థులలో విద్యా ప్రమాణాలు పెంపొందించడంతో పాటు ప్రభుత్వం అమలు చేస్తున్న పలు పథకాల గురించి తల్లిదండ్రుల కమిటీలతో చర్చించి తల్లిదండ్రుల సమావేశాలు నిర్వహించాలని ఆయన ఆదేశించారు. ఆయన వెంట ఎంఇవో 1 నరసింహరావు, ఎంఇవో 2 జయమ్మ, బాలుర, బాలికల ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు రవీంద్రనాధ్‌ఠాగూర్, గంగాధర్‌లు పాల్గొన్నారు.

## తహశీల్దార్ కార్యాలయం ఎదుట సిపియం నేతల ధర్నా



**బిట్రగుంట, సెప్టెంబరు 4 ప్రభాతవార్త** బోగోలు మండల తహశీల్దార్ కార్యాలయం ఎదుట సోమవారం సిపియం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సిపియం నేతలు ధర్నా నిర్వహించారు. రాష్ట్రంలో పెరిగిన విద్యుత్ చార్జీలను తగ్గించాలని, ట్రూ అప్ చార్జీలు వెంటనే ఎత్తివేయాలని, రైతులకు, గృహాలకు స్మార్ట్ మీటర్లు బిగిం చడం ఉపసంహరించుకోవాలని, పార్టీలతో నిమిత్తం లేకుండా అర్హులందరికి రేషన్‌కార్డులు, పెన్షన్లు మం జూరు చేయాలని, నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు తాత్కాలికంగా నిరుద్యోగ భృతి అందించాలని, భూమి లేని నిరుపేదలకు రెండెకరాలు భూమిని పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపియం జిల్లా కమిటీ సభ్యురాలు ఎస్.కె.రెహానాబేగం, మండల సిపియం కార్యదర్శి తుమ్మల వెంకయ్య, సిపియం మండల కమిటీ సభ్యులు గడ్డం వెంకయ్య, దమ్ము శంకరయ్య, దమ్ము భాస్కర్, సిఐటియు మండల కార్యదర్శి చల్లా నరహరి తదితరులు పాల్గొన్నారు.

## ఆటో బోల్తా - మహిళ మృతి ,నలుగురికి గాయాలు

**వరికుంటపాడు,సెప్టెంబర్ 4,ప్రభాతవార్త :** వేగంగా వెళ్తున్న ఆటో బోల్తా పడి,మహిళ మృతి చెందిగా, నలుగురికి గాయాలైన సంఘటన మండలంలోని జడదేవి గ్రామం వద్ద సోమవారం చోటుచేసు కుంది. ఎస్సై విజయ్ శ్రీనివాస్ తెలిపిన వివరాల మేరకు ఆత్మకూరు పట్టణంలో జీవనం సాగిస్తున్న సయ్యద్ రసూల్ కుటుంబం తమ స్వంత గ్రామమైన ప్రకాశం జిల్లా కనిగిరి మండలం చీర్లదిన్నెకు ఆటోలో వెళు తుండగా ,మార్గం మధ్యలో జడదేవి వద్ద గ్రామంలో నుండి వస్తున్న ట్రాక్టర్ ను తప్పించబోయి ,అదుపు తప్పి ప్రక్కనున్న కాలువలోకి దూసుకుపోవడంతో ఆటోలో ఉన్న సయ్యద్ బీబీ అను మహిళ మృతి చెంద గా,మరో నలుగురికి తీవ్ర గాయాలైయ్యాయి.గాయపడిన వారిని 108 వాహనంలో పామూరు వైద్యశాలకు తరలిం చారు.సమాచారం అందుకున్న ఉదయగిరి సిఐ గిరిబాబు తమ సిబ్బందితో కలిసి ఘటనా స్థలానికిచేరు కొని ,ప్రమాద తీరును పరిశీలించారు.కేసు నమోదు చేసి,దర్యాప్తు చేసున్నట్లు ఎస్సై విజయ్ శ్రీనివాస్ తెలిపారు.

## ఉత్సాహంగా ఉపాధ్యాయుల ఆటల పోటీలు



**కోవూరు , సెప్టెంబర్ 4 ప్రభాతవార్త :** కోవూరులోని పచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో సెప్టెంబర్ 5 గురు పూజోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం ఉపాధ్యాయులకు ఆటల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొని తమ క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించారు. తమకు పాఠాలు చెప్పే ఉపాధ్యాయులు క్రీడల్లో పాల్గొనడం పట్ల విద్యార్థినులు సంతోషం వ్యక్తం చేస్తూ ఉపాధ్యాయులను ఉత్సాహపరుస్తూ తమ ఆనందాన్ని వ్యక్తపరిచారు. ఈ క్రీడల్లో గెలుపొందిన విజేతలకు మంగళవారం నిర్వహించే గురుపూజోత్సవం సందర్భంగా బహుమతులు అందజేయడం జరుగుతుందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింహమూర్తి తెలిపారు

## వేములపాడు ఉప సర్పంచ్ గా పి.మాధవ



**జలదంకి,సెప్టెంబర్ 4,ప్రభాతవార్త :** జలదంకి మండలం వేములపాడు గ్రామ ఉపసర్పంచ్ పంది మాధవ ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు.సోమవారం స్థానిక ప్రాథమికోన్నత పాఠశాలలో జరిగిన ఈ ఎన్నిక ప్రక్రియ ను ఎన్నికల అధికారి శ్రీధర్ నిర్వహించారు.పాలకవర్గంలో పది మంది సభ్యులు ఉండగా నిర్ణిత సమయానికి ఆరు మంది సభ్యులు హాజరైయ్యారు.ఒకటో వార్డు సభ్యుడు పోతల మస్తాన్ ,నాలుగో వార్డు సభ్యుడైన మాధవ ను ప్రతిపాదించగా ,ఎనిమిదో వార్డు సభ్యురాలు నాగూరు వరమ్మ బలపరచింది,హాజరైనా ఆరు గురు సభ్యులు చేతులు ఎత్తి తమ ఆమోదాన్ని తెలిపారు.దీంతో మాధవ ఎన్నిక ఏకగ్రీవమైంది.ఈ మేరకు ఎన్నికల అధికారి శ్రీధర్ ధృవీకరించి, పి.మాధవ కు ధృవీకరణ పత్రాన్ని అందజేశారు.ఈ కార్యాక్రమాన్ని ఎంపిడిఓ శ్రీధర్ పర్యవేక్షించగా ,ఈఓపిఆర్‌డి రామకృష్ణారెడ్డి ,పంచాయతీ కార్యదర్శులు హాజరైయ్యారు.ఈ ఎన్నిక సందర్భంగా ఎస్సై ఆదిలక్ష్మి పటిష్ట బందోబస్తు ను ఏర్పాటు చేయగా,కలిగిరి సిఐ పర్యవేక్షించా రు .కాగా సర్పంచ్ బివి కృష్ణారెడ్డి ,నలుగురు వార్డు సభ్యులు గైర్హాజరు కావడం గమన్హారం ....

**వైసిపి మద్దతుదారులకే ఉప సర్పంచ్ పై హర్షం :** వేములపాడు గ్రామ ఉపసర్పంచ్ గా వైసిపి మద్దతుదారుడైన మాధవ ఏకగ్రీవంగా ఎన్నిక కావడం పై ఆ పంచాయతీ వైసిపి నేత తక్కోలు నారాయణ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు.ఇది మంచి పరిణామం గా ఆయన అభివర్ణించారు.అనంతరం నూతన ఉప సర్పంచ్ పి.మాధవ్ ను అభినందించారు.పంచాయతీ లో వైసిపి కి ఎదురులేదని,ఈ ఎన్నిక నిరూపితమైందనీ అన్నారు.పంచాయతీ అభివృద్ధి కి ఎంతో దోహదపడుతుందనీ అభిప్రాయపడ్డారు.ప్రజల సంపూర్ణ మద్దతూ తమ పార్టీకీ ఉందనీ ఆయన స్పష్టం చేశారు.మరింత అభివృద్ధికి చర్యలు తీసుకోని పార్టీనీ బలోపేతం చేస్తామనీ ఈ సందర్భంగా ఆయన ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమములో అన్నారెడ్డి చంద్రారెడ్డి ,సుబ్బారెడ్డి ,బోయిలపాడు చంద్రారెడ్డి తదితర నాయకులు,కార్యకర్తలు పాల్గొని తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## ఉపాధి హామీ పనిదినాలను వంద రోజులకు పెంచాలి




**కావలి రూరల్, సెప్టెంబరు 4 ప్రభాతవార్త** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కరవు పనిదినాలను వంద రోజులకు పెంచి అందరికి పని కల్పించాలని స్త్రీ విముక్తి సంఘటన జిల్లా కార్యవర్గ సభ్యురాలు ఎల్.శ్యామల డిమాండ్ చేశారు. స్త్రీ విముక్తి సంఘటన ఆధ్వర్యంలో ఉపాధి హామీ పథకం పనిదినాలు వంద రోజులకు పెంచాలని డిమాండ్ చేస్తూ కావలి ఎంపిడివో కార్యాలయ ఆవరణలో సోమవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఎంపిడికు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎల్.శ్యామల మాట్లాడారు. కావలి రూరల్ మండలంలో పనికి ఆహార పథకం పనులు పది రోజులు మాత్రమే కల్పిస్తున్నార న్నారు. కనీసం 80 రోజులైనా కల్పించాలని కోరారు. తుమ్మలపెంట, అన్నగారిపాళెం గ్రామాలలో అయితే 1,2 వారాలు మాత్రమే ఈ సంవత్సరం పెట్టారని తెలిపారు. ఒక వారం మాత్రమే డబ్బులు ఇవ్వడం జరిగిందన్నారు. రెండవ వారానికి ఇంతవరకు డబ్బులు ఇవ్వలేదన్నారు. గ్రామాలలో రెండు, మూడు నెలలుగా ఏ పనులు లేక ఖాళీగా వుంటున్నారని తెలిపారు. వర్షాలు పడితే కాని వ్యవసాయ పనులు ప్రారంభం కావుని ఈలోపు గ్రామాల్లో పనికి ఆహార పథకం ద్వారా గ్రామాల అభివృద్ధికి అవసరమైన పనులు చేయించవచ్చునని తెలిపారు. కరోనా తర్వాత ప్రజలకు తగిన పనులు దొరకక ఇబ్బందులు పడుతున్నారని కావున గ్రామాలకు సంబంధించిన పనులన్నింటిని ఉపాధి హామీ పథకం కింద పనికల్పిస్తే ప్రజలకు కొంత ఉపాధి దొరుకుతుందన్నారు. ఉపాధి హామీ పథకంలో జాబ్‌కార్డులలో కొందరి పేర్లు అక్రమంగా తొలగించడం జరిగిందని వారికి వెంటనే పని కల్పించాలని తెలిపారు. దాదాపు 15 సంవత్సరాల నుండి పనిచేస్తున్న కూలీలకు గత రెండు, మూడు సంవత్సరాల నుండి జాబ్‌కార్డులలో తొలగించిన పేర్లను పరిశీలించాలన్నారు. కావలి ఎంపిడివో పరిశీలించి వెంటనే ఉపాధి హామీ పథకం కింద పని కల్పించాలని స్త్రీ విముక్తి సంఘటన సభ్యులు, ఆంధ్రప్రదేశ్ రైతు కూలి సంఘం తరపున కోరడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్త్రీ విముక్తి సంఘటన సభ్యులు, ఆంధ్రప్రదేశ్ రైతు కూలి సంఘం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులు మొదటి సంవత్సరం నుంచే బంగారు భవిష్యత్‌కు బాటలు వేసుకోవాలి




**కావలి రూరల్, సెప్టెంబరు 4 ప్రభాతవార్త** విద్యార్థులు మొదటి సంవత్సరం నుంచే బంగారు భవిష్యత్‌కు బాటలు వేసుకోవాలని డిబిఎస్ ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ దామిశెట్టి శ్రీనివాసులునాయుడు పిలుపు నిచ్చారు. కావలి మద్దూరుపాడులోని డిబిఎస్ ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం మొదటి సంవత్సరం పాలిటెక్నిక్, బిటెక్ విద్యార్థులకు క్లాసులు ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన ఓరియంటేషన్ ప్రోగ్రాంలో కళాశాల సెక్రటరీ దామిశెట్టి బాలసురేష్‌బాబు మాట్లాడారు. విద్యార్థులు శ్రద్ధగా చదివి కళాశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. అందుకు తగిన అధ్యాపకులను, కళాశాలలో వసతులు కల్పించేందుకు ఎప్పుడు సిద్దంగా వుంటుందన్నారు. కళాశాల కరస్పాండెంట్ దామిశెట్టి సుధీర్‌నాయుడు మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు రాణించడానికి అహర్నిశలు శ్రమించాలన్నారు. సంవత్సరం ప్రారంభం నుండి శ్రద్ధగా చదివి మంచి మార్కులతో ముందుకు సాగాలని కోరారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి.వి.రావు మాట్లాడుతూ కళాశాల యాజమాన్యం విద్యార్థులు చదువుకోవడానికి అవసరమైన అన్ని సదుపాయాలు కల్పిస్తుందని తెలిపారు. విద్యార్థులు శ్రద్ధ పెట్టి చదువుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎవో రమేష్‌బాబు, నూతన సంవత్సర విద్యార్థిని, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బిడ్డగా నన్ను ఆశీర్వదించండి



**నెల్లూరు సెప్టెంబర్ 4, ప్రభాతవార్త-వైద్యం** నన్ను మీ ఇంటి బిడ్డగా ఆశీర్వదించి, ఎమ్మెల్యేగా మరోసారి అవకాశం కల్పించాలని నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే, రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి కోరారు. సోమవారం 23వ డివిజను పరిధిలోని పడారుపల్లిలో బాబు ష్యూరిటీ-భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేను మీలాంటి సామాన్య మధ్యతరగతి కుటుంబంలో నుండి వచ్చిన వాడినని, అన్ని కష్టనష్టాలు చవిచూచిన వాడినేనన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పనిచేస్తానని తెలిపారు. మీకు ఎలాంటి సమస్య వచ్చినా ఏ సమయంలో అయినా పిలిచినా పలుకుతానన్నారు. ఈ కార్యక్రమంలో కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, తాళ్ళపాక అనూరాధ, నెల్లూరు మాజీ గ్రంధాలయ చైర్మన్ కిలారి వెంకటస్వామినాయుడు, కనపర్తి గంగాధర్, ఎం మధు, ఎన్ శ్రీనివాసులు, కే మల్లిఖార్జున, తదితరులు పాల్గొన్నారు.

## జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో దళితులకు అన్యాయం



**బుచ్చి సెప్టెంబర్ 4 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీలోని ఒకటోవార్డు కట్టుబడి పాళెం లో కోవూరు నియోజకవర్గం ఇన్‌చార్జి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతు ప్రతి అడుగు ప్రజలకోసం కార్యక్రమానికి విశేషస్పందన లబిస్తుందని అన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి పాలనపైన ప్రజలు అన్ని విధాలా విసిగిపోయి వున్నారని విమర్శించారు.అనంతరం జరిగిన బుచ్చిరెడ్డిళెం దళితవాడ కమ్యూనిటీ హాల్‌లో జరిగిన విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతు జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో దళితులు అన్ని విధాల నష్టపోయారని విమర్శించారు. డాక్టర్ సుధాకర్‌ని అన్యాయంగా వైకాపా నాయకులు హత్య చేశారని ,అలాగే జిల్లాలో ఉదయగిరి ప్రాంతంలో నారాయణ అనే వ్యక్తిని హతమార్చారని ఆయన ఆరోపించారు. జగన్‌మోహన్‌రెడ్డి ఎస్‌సి కార్పొరేషన్‌ను విస్మరించారని అందులో వచ్చిన నిధులు కూడా వాడివేశారని అన్నారు.గతంలో టిడిపి హయాంలో ఎస్‌సి సబ్‌ప్లాన్ కింద ప్రతి దళితవాడ బాగుపడిందని అన్నారు.అనంతరం జూగుంట పురుషోత_్తమ్ మాట్లాడుతు టిడిపి హాయంలో అప్పట్లు సర్పంచ్ జుగుంట స్నేహలత వీధులన్ని సిమెంట్‌రోడ్డు వేయించడం జరిగింని,అలాగే డ్రైన్లు నిర్మాణం చేయించడం జరిగిందని చెప్పారు.టిడిపి హాయంలో దళితులకు పెద్ద పీట వేశారని ఆయన తెలిపారు.ఈకార్యక్రమంలో టిడిపి అధికార ప్రతినిధి చెముకుల కృష్ణ చైతన్య,కోవూరు మండలం నాయకులు మల్లారెడ్డి,జిల్లా రైతు విభాగం నాయకులు నెల్లూరు ప్రభాకర్‌రెడ్డి, మండల పార్టీ అద్యక్షులు ఎం.వి శేషయ్య, బత్తల హరికృష్ణా,జూగుంట పురుషోత్తమ్,వింజం రామానాయుడు,తాళ్ల నరసింహస్వామి,బండ్ల కొండయ్య,కౌన్సిలర్లు తాళ్ల వైష్ణవి, జూగుంట కళ్యాణ్, దుగ్గిశెట్టి హరినాద్ దళితనాయకులు ఉసురుపాటి ప్రసాద్,బిసి నాయకులు వల్లూరు శ్రీనివాసులు,దశరద్,మైనార్టీనాయకులు అక్తర్,షబ్బీర్,పలువురు టిడిపినాయకులు,కార్యర్త_లు పాల్గోన్నారు.

## మొటిమలు, మచ్చలకు నారాయణలో ప్రత్యేక శిబిరం




**నెల్లూరు సెప్టెంబర్ 4, ప్రభాతవార్త-వైద్యం** నారాయణ ఆసుపత్రిలో ముఖంపై మొటిమలు, మచ్చలకు ప్రత్యేక చికిత్స శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు ఆ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ బి హరిప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం నారాయణ ఆసుపత్రి సూపరింటెండెంట్ చాంబర్‌లో విలేఖరుల సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా హరిప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ ఈ శిబిరం ఈనెల 5వ తేదీ నుండి వచ్చే నెల 4వ తారీఖు వరకు మాత్రమే ఉంటుందని, ఓపి బ్లాక్ ఐదోవ అంతస్థులోని చర్మవ్యాధుల విభాగంలో నిర్వహిస్తున్నామని ఉదయం 9గంటల నుండి సాయంత్రం సాయంత్రం 4గంటల వరకు అందుబాటులో ఉంటుందన్నారు.. ఈ శిబిరంలో ఉచిత కన్సల్టేషన్‌తోపాటు అవసరమైన సిబిపి, ఆర్‌బిఎస్, టిఎస్‌హెచ్ రక్తపరీక్షలు లాంటి చికిత్సలను ఉచితంగా చేస్తామని చెప్పారు. అలాగే లిపిడ్ ప్రొఫైల్, అల్ట్రాసౌండ్, అబ్డామిన్ స్కాన్ పరీక్షలపై 50శాతం రాయితీ కల్పిస్తామని, కెమికల్ పీల్స్‌లాంటి వాటిపై 25శాతం రాయితీ ఇస్తామన్నారు. ఈ మొటిమలు, మచ్చలు, గుంటలు రాకుండా ఏమి చెయ్యాలి, వస్తే ఏమి చెయ్యాలని అనే విషయాలను వివరించారు. ఈ అవకాశాన్ని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.చర్మ వ్యాధుల విభాగాధిపతి డాక్టర్ ఎ విజయమోహన్‌రావు, డాక్టర్ ఉదయ్‌కిరణ్, డాక్టర్ యాస్మిన్, డాక్టర్ షబానా, డిప్యూటీ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎం అరుణ్‌కాంత్, ఎజిఎం ఏసి శేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పనులు జరిగిన తరువాత టెండర్లు పిలవడం ఏమిటి



**నెల్లూరు సెప్టెంబర్ 4, ప్రభాతవార్త-వైద్యం** సర్వేపల్లి నియోజకవర్గంలో నక్కల కాలువ తవ్వకాల్లో జరుగుతున్న అక్రమాలపై విచారణ జరిపించాలని తెలుగుదేశం పార్టీ అనుబంధ విభాగ తెలుగు రైతు అధ్యక్షుడు రావూరి రాధాకృష్ణమనాయుడు డిమాండ్ చేశారు. నక్కల కాలువలో పనులు జరిగిన తరువాత ఆ పనులకు టెండర్లు పిలవడం ఈ ప్రభుత్వ అసమర్ధ పాలనకు నిదర్శనమన్నారు. 1992లో నక్కల కాలువ డ్రైన్ పనులను వరల్డ్ బ్యాంక్ నామ్స్ ప్రకారం ఎంతో అద్భుతంగా చేసిందని, ఆ నామ్స్ ప్రకారం చెయ్యకుండా వైసీపీ నేతల కాంట్రాక్టర్లు వాళ్ళ ఇష్ట ప్రకారం చేస్తూ వరల్డ్ బ్యాంక్ నామ్స్‌కి విరుద్ధంగా పనులు చేస్తున్నారని ఆరోపించారు. కాలువలో ఉన్న చెట్ల తలలను తొలగించి, మొదలు వదిలేశారని, దాని ఆ కాలువ స్లోబులు దెబ్బతిని, కాలువ తెగిపోయే స్దితికి తీసుకోచ్చారన్నారు. అదే జరిగితే రైతులకు నష్టం వాటిల్లుతుందన్నారు. వ్యవసాయశాఖామంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి రూ.4.83కోట్లతో కాలువ పనులను చేశాడని ఆయన అనుచరులు చెపుతున్నారని, అయితే ఇప్పుడు అయిన పనులకు టెండర్లను పిలవడమెందుకరని ఆయన ప్రశ్నించారు. ఆ టెండర్లు కూడా సుమారు రూ.11కోట్ల పైచిలుకు టెండర్లను పిలవడం ఏమిటన్నారు. చేసిన పనులు రూ.4.83 అయితే రూ.11కోట్లకు టెండర్లు పిలిస్తే అందులో ఎంత దోచుకోవాలనుకుంటున్నారని ఆయన సూటిగా ప్రశ్నించారు. తన సొంత నిధులతో కోట్లాది రూపాయలతో పనులు చేయిస్తే మరలా రూ.11కోట్లకు టెండర్లను పిలవడం ఎందుకన్నారు. కనపర్తిపాడు ఎస్‌ఎల్‌బి నుంచి ఈపూరు వెంకన్నపాళెం కండలేరు క్రీకుదాకా ఉంటుందని, దాదాపు 26 కిలోమీటర్లు ఉన్న ఆ కాలువ ఏడు కిలోమీటర్లు వరకు పనులు చెయ్యలేరని, అందుకు 7కిలోమీటర్లు సముద్రపు నీరు ఊరుతుందన్నారు. టెండర్లు పిలవడం చూస్తూంటే ధన దాహంతోనే 26కిలోమీటర్లు పొడవున్న కాలువలో అక్కడక్కడ పనులు చేసిన తరువాత టెండర్లు పిలవడంలో ఆంతర్యమేమిటో ఇట్టే అర్ధం చేసుకోవచ్చన్నారు. ఆగస్టులో రూ.4.83కోట్లు కాలువ పనులు పూర్తి చేశామని చెప్పి, సెప్టెంబర్ 5 మరలా కాలువ పనులకు టెండర్లను పిలవడంపై విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నాయకులు వి మస్తాన్‌నాయుడు, పి నర్సారెడ్డి, విజేతరెడ్డి, పి శీనయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేత్రదానంతో అంధుల జీవితాల్లో వెలుగులు నింపుదాం




**నెల్లూరు సెప్టెంబర్ 4, ప్రభాతవార్త-వైద్యం** ప్రతి ఒక్కరం నేత్రదానం చేసి అంధాకారంలో మగ్గుతున్న అంధుల జీవితాల్లో వెలుగులు నింపుదామని జిల్లా అంధత్వ నివారణ సంస్థ ప్రొగ్రాం మేనేజరు డాక్టర్ శార్వాణి పేర్కొన్నారు. సోమవారం 38వ జాతీయ నేత్రదాన పక్షత్సవాలు సందర్భంగా జిల్లా అంధత్వ నివారణ సంస్థ, కమ్యూనిటీ పారామెడికల్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో వేదాయపాలెంలోని సుస్మిత నర్సింగ్ స్కూల్‌లో నేత్రదానంపై అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా శార్వాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఒక వ్యక్తి మరణించిన తరువాత కూడా ఇద్దరు జీవితాల్లో వెలుగును పంచే మహత్తర పుణ్య కార్యక్రమం నేత్రదానమన్నారు. నేత్రాన్ని దానం చేయడం మన కుటుంబ సాంప్రదాయంగా ప్రతి కుటుంబ మార్చుకోవాలని ఆమె కోరారు. మరణం సంభవించిన ఆరు లేదా ఎనిమిది గంటల్లోపు నేత్రదానం చేయాల్సి ఉంటుందన్నారు. ఏ వయస్సు వారైనా కూడా నేత్రదానం చేయవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో సెన్నెల్ మేనేజర్ బి శ్రీనివాస్, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ మల్లిఖార్జున, ఐడొనేషన్ మోటివేటర్ బాలాజీ, పిహెచ్‌పి జిల్లా నాయకులు శాఖవరపు వేణుగోపాల్, జి శేషయ్య, డి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయాల్లో వరుస చోరీలు ...

**దుత్తలూరు(వరికుంటపాడు),సెప్టెంబర్ 4,ప్రభాతవార్త :** మండంలోని బోడవారిపల్లి,మందలనాయుడు పల్లి గ్రామాల్లో ఉన్న మూడు ఆలయాల్లో వరుస చోరీలు జరిగాయి.గ్రామాల్లోని వినాయక ,శివాలయం ,బ్రహ్మంగారి ఆలయాల్లో దుండగలు చోరీలకు పాల్పడ్డారు.ఆలయాల తాళాలను పగులకొట్టి లోపలికి వెళ్ళి హుండిల్లోని నగదు ,మంగలసూత్రాలను అపహరించారు.గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించగా ,ఘటనా స్థలానికి చేరుకొని ఆలయాలను పరిశీలించారు.జరిగిన ఘటన పై దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ప్రభాకర్ తెలిపారు.

## డిగ్రీలో అత్యుత్తమ ఫలితాలు సాధించిన శ్రీ సాయి డిగ్రీ కళాశాల

**కావలి రూరల్, సెప్టెంబరు 4 ప్రభాతవార్త** ఇటీవల యూనివర్శిటీ ప్రకటించిన డిగ్రీ ఫలితాలలో కావలి పట్టణంలోని శ్రీ సాయి డిగ్రీ కళాశాల పట్టణం, యూనివర్శిటీ స్థాయిలో అత్యుత్తమ ఫలితాలు సాధించి అందరి మన్ననలు పొందడం జరిగిందని కళాశాల కరస్పాండెంట్, మాజీ మున్సిపల్ చైర్మన్ నగళ్ళ శ్రీనివాస కిరణ్ తెలిపారు.కళాశాలలో సోమవారం ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను కళాశాల యాజమాన్యం, సిబ్బంది అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నగళ్ళ శ్రీనివాస కిరణ్ మాట్లాడుతూ ఇటీవల ప్రకటించిన ఫలితాలలోనే కాకుండా గత మూడు సంవత్సరాలుగా నూతన యాజమాన్యం నిర్వహణలో ప్రారంభమైన మొదటి సంవత్సరంలోనే యూనివర్శిటీ స్థాయిలో అద్భుతమైన ఫలితాలు సాధించి కావలి కీర్తి పతాకాన్ని రెపరెపలాడించడం జరిగిందన్నారు. అంతేకాకుండా కేవలం విద్యలోనే కాకుండా క్రీడలోనూ జిల్లా, రాష్ట్ర స్థాయిలో మా విద్యార్థులు పాల్గొని అనేక పతకాలు సాధించారన్నారు. మా కళాశాలలో చదివిన ప్రతి విద్యార్థికి ఉద్యోగం రావాలనే ఉద్దేశంతో నైపుణ్యాభివృద్ధికి ప్రత్యేకమైన శిక్షణ ఇప్పిస్తూ అనేక రకాల యంయన్‌సి కంపెనీలలో ఉద్యోగవకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు. రానున్న కాలంలో కూడా మా విద్యార్థులు విద్య, క్రీడల్లో మంచి ఫలితాలు సాధిస్తారన్న ఆశా భావాన్ని వ్యక్తం చేశారు. యూనివర్శిటీ విడుదల చేసిన ఫలితాలలో తమ విద్యార్థులు ఆవుల నిహారిక 9.92, కె.ప్రగతి ఖామత్ 9.84, టి.జైతున్ అక్తర్ హుస్సేన్ 9.78, కె.ప్రీతి ఖామత్ 9.7, యం.సుప్రతిక 9.72, యం.కీర్తన 9.71, కె.సుజన 9.64, సిహెచ్. విజయ 9.57, యం.మౌనిక 9.57, డి.వినీత 9.4, ఎస్.కె.ఆయాషా అక్రిన్ 9.3, ఎన్.వి.సౌజన్య 9.08, జి.స్వాతి 9.07, ఎస్‌డి. హబీమున్నిసా 9.03 సాధించారని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించి అధ్యాపకులను ప్రశంసించారు. కళాశాల డైరెక్టర్ రమణారెడ్డి, ప్రిన్సిపాల్ బీబావలి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మృతదేహానికి శవపంచనామా పూర్తి



**కోవూరు , సెప్టెంబర్ 4 ప్రభాతవార్త :** కోవూరు మండలం పోతిరెడ్డిపాలెం సమీపంలోని శనీశ్వర ఆలయం ప్రాంగణంలో టెంకాయల అంగడి వివాదంలో ఇరువర్గాల మధ్య ఘర్షణ జరిగి సందాని భాషా అనే వ్యక్తి అక్కడికక్కడే మృతిచెందగా.. మరో వ్యక్తి తీవ్రగాయాలపాలై ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ మేరకు సోమవారం కోవూరు ప్రభుత్వ ఆస్పత్రిలో సందానిబాషా మృతదేహానికి శవపంచనామా కార్యక్రమాన్ని కోవూరు ఇన్‌చార్జి సీఐ రామారావు పర్యవేక్షణలో చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మృతుని బంధువులను అసలు ఘర్షణకు కారణమైన వివరాలపై పూర్తిస్థాయిలో ఆరా తీశారు. మొత్తం సమాచారాన్ని సేకరించారు. ఈ మేరకు మృతదేహానికి పోస్టుమార్టం జరిపి బంధువులకు అప్పగించారు. ఈ కార్యక్రమంలో కోవూరు ఎస్సై రంగనాథ్‌గౌడ్, పోలీసులు ఉన్నారు.

## నాటి విద్యార్థులే.. నేటి గురువులు



**కోవూరు , సెప్టెంబర్ 4 ప్రభాతవార్త :** చదువుల తల్లి సరస్వతి ఒక్కొక్కరికి ఒక్కో రూపంలో విజ్ఞానం అందిస్తుంది. కొందరు వైద్యులుగా, ఇంకొందరు ఇంజనీర్లుగా మరికొందరు వివిధ వృత్తుల్లో స్థిరపడతారు. అయితే భావిభారత పౌరులను తీర్చిదిద్దే ఉపాధ్యాయులుగా పనిచేయడం మాత్రం గర్వించదగ్గ విషయం. చిన్ననాడు చదివిన పాఠశాలల్లో గురువులుగా బోధించే అవకాశం కొందరినే వర్తిస్తుంది. అలాంటి అపూర్వ అవకాశాన్ని దక్కించుకున్న ముగ్గురు ఉపాధ్యాయినులు ఆనందోతానసహాలకు అంతే ఉండదు.

**– మాటల్లో చెప్పలేని ఆనందం : ఏ. గీతామాధురి** చదువుకున్న చోటే ఉపాధ్యాయ కొలువు సాధించి ఈ స్థాయిలో ఉన్నానంటే ఆ ఆనందం మాటల్లో చెప్పలేనని ఉపాధ్యాయిని ఏ. గీతామాధురి తెలిపారు. తనకు ఉపాధ్యాయ వృత్తిని ఎంచుకునేందుకు తన తండ్రి అగస్టీన్ మార్గదర్శకమన్నారు. విద్యార్థులను సమాజ నిర్దేశకులుగా తయారు చేయడం ఒక్క ఉపాధ్యాయినికే సాధ్యం. అటువంటి గౌరవ ప్రదమైన ఉద్యోగం చేయడానికి తాను ఎంతో సంతోషిస్తున్నానన్నారు. పాఠశాల అభివృద్ధికి, విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికి తీసేందుకు కృషి చేస్తున్నానన్నారు.

**– అరుదైన అవకాశం : టి. శ్రీలక్ష్మి** మేము చదువుకునే రోజుల్లో ప్రభుత్వ బడుల్లో ఇన్ని సౌకర్యాలు ఉండేవి కావు. ప్రస్తుతం తాను చదివిన పాఠశాలలోనే ఉద్యోగం చేస్తుంటే ఎంతో ఆనందంగా ఉంది. ఇలాంటి అరుదైన అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నాను. తాను హిందీ ఉపాధ్యాయినిగా మారేందుకు గతంలో పాఠశాలలో పనిచేసిన ధనమ్మ , గిరిజాకుమారి టీచర్లు తననెంతో ప్రోత్సహించారు. అక్క ఉమా కూడా తన చదువుకు ఎంతగానో ప్రోత్సాహాన్ని అందించిందన్నారు. చదువుకున్న పాఠశాలకే ఉపాధ్యాయినిగా రావడం అరుదైన అవకాశంగా భావిస్తున్నానన్నారు.

**– గొప్ప వరం : దేవికరాణి** చదువుకున్న పాఠశాలలోనే ఉపాధ్యాయినిగా పనిచేయడం ఎంతో ఆనందంగా ఉందని దేవిక రాణి తెలిపారు. పిల్లలను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో కీలకపాత్ర పోషించే ఉపాధ్యాయ వృత్తి అంటే తనకెంతో గౌరవం. ఇక్కడే చదివి ఈ పాఠశాలలోనే బోధించడంలో కలిగే సంతోషం మాటల్లో చెప్పలేనిది. ఇటువంటి అవకాశం దొరకడం సంతోషంగా భావిస్తున్నారు. ప్రస్తుతం ఇప్పుడు ఉండే పిల్లల్లో చదువుకోవాలనే తపన ఎక్కువగా కనిపిస్తుంది. చదువు చెప్పిన విద్యార్థులు ఉన్నతంగా ఉంటే ముందుగా సంతోషించేది తామే అన్నారు.

## గడపగడపలో చంద్రబాబు పేరు వినపడాలి



**నెల్లూరు సెప్టెంబర్ 4, ప్రభాతవార్త-వైద్యం** బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ జరగనున్న 45రోజుల కార్యక్రమంలో ప్రతి ఇంటి గడపలో చంద్రబాబు పేరు వినపడేలా ప్రచారం నిర్వహించాలని తెలుగుదేశం పార్టీ మాజీమంత్రి పొంగూరు నారాయణ పేర్కొన్నారు. సోమవారం నారాయణ మెడికల్ కాలేజ్ క్యాంప్ కార్యాలయంలో నారాయణ తెలుగుయువత నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పార్టీ లక్ష్యాలను ప్రజలకు చేరవేసే అంశాలపై యువ కార్యకర్తలతో చర్చించామన్నారు. ఒక ప్రణాళిక ప్రకారం ప్రజలతో మమేకమైయ్యేందుకు చర్యలు చేపట్టామని పొంగూరు తెలిపారు. ప్రతి కార్యకర్త ప్రజల వద్దకు వెళ్ళి టీడీపీ మేనిఫెస్టోపై విస్తృత అవగాహన కల్పించాలన్నారు. మినీ మేనిఫెస్టోలో అంశాలను ప్రజలకు చేరవేస్తున్నామని, నెల్లూరు నగరంలో టీడీపీ విజయం తథ్యమని ఆయన ధీమా వ్యక్తంచేశారు. వైసీపీ ప్రభుత్వం ప్రజారంజక పాలనలో విఫలమైందన్నారు. వైసీపీ ప్రయత్నాలు చేసిన ఈసారి అధికారం మాత్రం టీడీపీదేనన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర తెలుగుమహిళా అధ్యక్షురాలు ముప్పాళ్ళ విజేతరెడ్డి, కాకర్ల తిరుమలనాయుడు, షేక్ అల్లాబక్షు, రాజశేఖర్‌రెడ్డి, సునీల్‌కుమార్, టి చందు, అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పుట్టుకతో వచ్చే లోపాలపై శిక్షణ

**నెల్లూరు సెప్టెంబర్ 4, ప్రభాతవార్త-వైద్యం** పుట్టుకతో వచ్చే లోపాలు, వ్యాధులు, ఎదుగుదల లోపాలపై జిల్లాలోని వైద్యాధికారులు, స్టాఫ్ నర్సులకు క్షేత్రస్థాయి ఆరోగ్య పర్యవేక్షకులకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ ఎం పెంచలయ్య అధ్యక్షతన సమగ్ర శిక్షణను ఇచ్చారు. సోమవారం నగరంలోని సంతపేటలో ఉన్న డీఎంహెచ్‌ఓ కార్యాలయంలోని సమావేశం మందిరంలో రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమంలో భాగంగా ఈ శిక్షణా తరగతులను నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా డీఎంహెచ్‌ఓ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో వచ్చే వ్యాధులు, లోపాలను గుర్తించి చికిత్స కొరకు డిఈఐసీకి రిఫర్ చేయాలని పెంచలయ్య ఆదేశించారు.ఈ శిక్షణలో డాక్టర్ సురేష్‌బాబు, డాక్టర్ ఖాదర్‌వలి, డాక్టర్ సుధీర్‌కుమార్, జిల్లాలోని వైద్యాధికారులు, పారామెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి ఉత్తమ హెడ్‌మాష్టర్‌గా రాధారాణి

**కోవూరు సెప్టెంబర్ 4 ప్రభాతవార్త** గురుపూజోత్సవం సందర్భంగా కోవూరు మండలం ఇనమడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వి.రాధారాణి జిల్లా స్థాయి ఉత్తమ ప్రధానోపాధ్యాయురాలుగా అవార్డుకు ఎంపికైయ్యారు. మంగళవారం తిక్కన ప్రాంగణంలో జరిగే కార్యక్రమంలో ఈ అవార్డును ఆమెకు అందజేయనున్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు సహచర ఉపాధ్యాయుల సహకారం గ్రామస్తుల చొరవ అధికారుల సూచలన మేరకు పని చేస్తున్నానని ఇందుకు ఆమె వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## నేత్రదానంపై విస్తృత అవగాహన కల్పించాలి



**నెల్లూరు సెప్టెంబర్ 4, ప్రభాతవార్త-వైద్యం** నేత్రదానంపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించి, అంధకారంలో మగ్గుతున్న అంధుల్లో వెలుగులు నింపాలే ప్రచారం చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ ఎం పెంచలయ్య పేర్కొన్నారు. సోమవారం నగరంలోని సంతపేటలో ఉన్న డీఎంహెచ్‌ఓ చాంబర్‌లో జాతీయ నేత్రదాన పక్షోత్సవాల్లో భాగంగా పెంచలయ్య గోడపత్రికను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా పెంచలయ్య మాట్లాడుతూ ఆగస్టు 25నుండి సెప్టెంబర్ 8వరకు జరిగే పక్షోత్సవాల్లో ప్రజలకు మరణానంతరం నేత్రదానం చేసేలా వారిని చైతన్య పరచాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అంధత్వ నివారణాధికారి డాక్టర్ ఎం శార్వాణి, డాక్టర్ ఖాదర్‌వలి, బి శ్రీనివాసరావు, కె కనకరత్నం, డాక్టర్ ప్రమోద్, డాక్టర్ స్వాతి, డాక్టర్ అనూరాధ, డాక్టర్ చందన, డాక్టర్ సుజనలు పాల్గొన్నారు.

## చంద్రశేఖర్‌రెడ్డికి అభినందనలు తెలిపిన ఏపీజీఈఎఫ్



**నెల్లూరు సెప్టెంబర్ 4, ప్రభాతవార్త-విద్య** నెల్లూరు, తూర్పు రాయలసీయ ఉపాధ్యాయ శాసనమండలి సభ్యుడు పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డిని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల ఫెడరేషన్ జిల్లా చైర్మన్ చేజెర్ల సుధాకర్‌రావు, జిల్లా జనరల్ సెక్రెటరీ దేవిరెడ్డి రమణారెడ్డిలు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందించి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో పర్యటిస్తూ ఉపాధ్యాయులు, ఉద్యోగుల సమస్యలపై ఎప్పటికప్పుడు ప్రభుత్వ ప్రతినిధులతో, అధికారులతో చర్చించి, పరిష్కరిస్తూ ఉద్యోగుల అభిమానాన్ని చూరగొంటున్న ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డిని రాష్ట్ర ఏపీజీఈఎఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షుడుగా ఏకగ్రీవ నియమించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. జిల్లాలోని అన్ని సంఘాల నాయకులు, గ్రామ, వార్డు సచివాలయాల ఉద్యోగుల రాష్ట్ర ఉపాధ్యక్షులు పిల్లి హరీష్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు సతీష్‌రెడ్డి, నగర అధ్యక్షుడు బాలు, వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లిఖార్జున, ట్రెజరీ అసోసియేషన్ నాయకుడు రెహమాన్, రాజేష్‌బాబు, బి శ్రీనివాసులు తదితరులు చంద్రశేఖర్‌రెడ్డి సన్మాన కార్యక్రమంలో పాల్గొని ఘనంగా సత్కరించారు.

## కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటాం



**కోవూరు సెప్టెంబర్ 4 ప్రభాతవార్త** కోవూరు మండలం పోతిరెడ్డిపాళెం గ్రామానికి చెందిన చిన్నారి లక్షిత గత నెల 11 వ తేది తిరుమలలో చిరుదాడిలో మృతి చెందిన విషయం విదితమే ఈ మేరకు సోమవారం సాయింత్రం కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి పోతిరెడ్డిపాలెం గ్రామంలో నివాసం ఉన్న చిన్నారి నివాసానికి వెళ్లి టిటిడి ద్వారా 5 లక్షలు అటవీశాఖ ద్వారా 5 లక్షలు మొత్తం పదిలక్షల రూపాయాల చెక్కులను తిరుపతి డిఎఫ్‌ఒ జి సతీష్, టిటిడి డిప్యూటి కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్టు ఏ .శ్రీనివాసులుతో కలిసి లక్షితా తల్లిదండ్రులకు అందజేశారు. ఈ సందర్భంగా లక్షిత తల్లిదండ్రలను ఓదార్చి కుటుంబాన్ని అన్ని విధాల అండగా ఉంటామని ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి హామి ఇచ్చారు.ఈకార్యక్రమంలో ఆయన వెంట రాష్ట్ర వ్యవసాయసలహామండలి సభ్యులు దొడ్డంరెడ్డి నిరంజన్‌బాబురెడ్డి, సిడిసి మాజీ చైర్మన్ సుబ్బారెడ్డి, ఏఎంసి చైర్మన్ రాధాకృష్ణారెడ్డి, ఐటిక్ ఫార్మా అధినేత రమణారెడ్డి,సర్పంచ్‌లు శ్రీవాణి,లక్ష్మీ ృకుమారి, తదితరులున్నారు.

## రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికైన ఫణిని అభినందించిన ఎమ్మెల్సీ



**నెల్లూరు,సెపె ్టంబరు4 ప్రభాతవార్త-విద్య** తోటపల్లి గూడురు మండలం చెన్నపల్లిపాల్లెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైన్స్ అధ్యాపకునిగా విధులునిర్వహిస్తున ్న ఫణి రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయఅవార్డుకు ఎంపికై య్యారు. ఈ సందర్భంగా వారు తూర్పు రాయలసీయ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డిని ఆయన కార్యాలయలో మర్యాధపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డి అవార్డుకు ఎంపికైన ఫణిని శాలువాలు కప్పి,పుష్పగుచ్ఛం అందించి అభినందించారు. అనంతరం ఎమ్మెల్సీ మాట్లాడుతు జిల్లానుండి రాష్ట్ర ఉత్తమ అధ్యాపక అవార్డుకు ఫణి ఎంపిక కావటం అభినందనీయమన్నారు. నిత్యం విధుల్లో అంకిత భావంతో పనిచేసే ఈయనకు రానున్న మరిన్ని ఉత్తమ ప్రతిభా పురస్కారాలు రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి శ్రీనివాసులు, రెడ్‌క్రాస్ సంస్థ ప్రతినిధి అజయ్, ఏపిటిఎఫ్ మహిళా నాయకురాలు సురేఖ, మురళీ, తదితరులు పాల్గొన్నారు.

## జీబు జాతాను జయప్రదం చేయండి



**కావలి, సెప్టెంబరు 4 ప్రభాతవార్త** విద్యారంగం, నిరుద్యోగుల సమస్యల పరిష్కారానికై ఈ నెల 5 నుండి 10వ తేది వరకు ఆరు రోజుల పాటు 8 నియోజకవర్గాలలో 810 కిలోమీటర్లు ఎస్‌ఎఫ్‌ఐ, డివైఎఫ్‌ఐ ఆధ్వర్యంలో నిర్వహించే జీబు జాతాను జయప్రదం చేయాలని ఎస్‌ఎఫ్‌ఐ, డివైఎఫ్‌ఐ నేతలు కోరారు. కావలి డివైఎఫ్‌ఐ కార్యాలయంలో సోమవారం జీబు జాతాకు సంబంధించిన గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్‌ఎఫ్‌ఐ, డివైఎఫ్‌ఐ నాయకులు మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ హాస్టళ్ళను తీవ్ర నిర్లక్ష్యం చేస్తుందన్నారు. వైసిపి అధికారంలోకి వచ్చిన నాలుగు సంవత్సరాల తర్వాత ప్రస్తుత ధరలతో ఏ మాత్రం సంబంధం లేకుండా అరకొర మెస్ చార్జీలు పెంచారన్నారు. దీని వల్ల విద్యార్థులకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. కాస్మోటిక్ చార్జీలు పూర్తిగా ఇవ్వడమే మరిచిపోయారన్నారు. రెగ్యులర్ వర్కర్స్ లేక మూడు, నాలుగు హాస్టళ్లకు వార్డెన్లను ఇన్‌చార్జులుగా నియమించి విద్యార్థుల సంక్షేమాన్ని పూర్తిగా మరిచారన్నారు. మౌలిక సదుపాయాలైన తాగునీరు, స్నానపు గదులు అస్తవ్యస్తంగా వున్నాయన్నారు. మరుగున పడిన విద్యార్థుల సమస్యలు వెలికి తీసి వాటి పరిష్కారానికి, నిరుద్యోగుల సమస్యలసై పోరాడేందుకు యాత్ర నిర్వహిస్తున్నామని తెలిపారు. 5వ తేది సాయంత్రం జీబు జాత నెల్లూరు నుండి కావలికి వస్తుందన్నారు. 6వ తేది పలు స్కూల్స్, హాస్టల్స్‌ను పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. ఎస్‌ఎఫ్‌ఐ, డివైఎఫ్‌ఐ నాయకులు అజయ్‌కుమార్, సాయి, పెంచల నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

## ఈ పార్లమెంటు సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టాలి




**నెల్లూరుటౌన్, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త:** ఈ పార్లమెంటు సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టి మాదిగలకు న్యాయం చేయాలని ఎమ్మార్పీయస్ నెల్లూరు జిల్లా ఇన్‌చార్జ్ సూరిపాక వాసుదేవరావు మాదిగ డిమాండ్ చేశారు. సోమవారం సాయంత్రం నెల్లూరులోని బిఆర్ అంబేద్కర్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మార్పీయస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ఆదే శాల మేరకు భవిష్యత్ కార్యచరణ రూపొందించడం జరుగుతుందన్నారు. ఎస్సీ వర్గీకరణ కోసం సుమారు 28 ఏళ్ల నుంచి పోరాటం చేస్తున్నామన్నారు. బీజేపీ ప్రభుత్వం ఇప్పటివరకు వర్గీకరణ చేయకుండా మాదిగలను నమ్మించి మోసం చేస్తుందన్నారు. అదేవిధంగా ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ తమ వాణిని వినిపించాలని, లేదంటే మాదిగల సత్తా ఏంటో చూపిస్తామన్నారు. ఈ సమావేశంలో జిల్లా నూతన కమిటీని ప్రకటించడం జరిగిందన్నారు. ఎమ్మార్పీయస్ జిల్లా కన్వీనర్‌గా గోపాలసుధాకర్ మాదిగ, కోకన్వీనర్‌గా నక్కిబోయిన గంగాధర్ మాదిగ, కోళ్లగట్ల చందులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పందిటి అంబేద్కర్ మాదిగ, ఎంఎస్‌పీ సీనియర్ నాయకులు గోచిపాతల వెంకటేశ్వర్లు మాదిగ, తాళ్ళూరు శేషయ్య, రాష్ట్ర నాయకులు గంగపట్ల లక్ష్మమ్మ మాదిగ, కోపర్తి నాగేశ్వరరావు, గోపాల చందు తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేషన్లో దివ్యాంగుల రిజర్వేషన్లు అమలు చేయాలని రాష్ట్ర అధ్యక్షులు షేక్ కాలేషా డిమాండ్



**నెల్లూరు కార్పొరేషన్, సెప్టెంబరు 4,ప్రభాతవార్త** మున్సిపాలిటీ ఏర్పడినపపటి నుంచి నేటి వరకు నెల్లూరు కార్పొరేషన్‌కు సంబందించిన మున్సిపాలిటీ షాపింగ్ కాంప్లెక్స్ లలో దివ్యాంగుల రిజర్వేషన్లు అమలు చేయడం లేదని, ప్రస్తుతం నుంచి ఖచ్చితంగా అమలు చేయాలని సోమవారం నిర్వహించిన స్పందనలో కమీషనర్ వికాస్ మర్మత్‌కి నవ్యాంధ్ర వికలాంగుల హక్కుల సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు షేక్ కాలేషా వినతి పత్రం ద్వారా డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీ షాపింగ్ కాంప్లెక్స్ లలో దివ్యాంగులకు కేటాయించిన షాపులను చాలా ఏళ్లుగా భర్తీ చేయలేదు. గతంలో దివ్యాంగులకు జీవో ఎంఎస్ నెంబరు 63 ప్రకారం మూడు శాతం రిజర్వేషన్ కేటాయించబడిందని, తరువాత దివ్యాంగుల హ క్కుల చట్టం-2016 ప్రకారం నాలుగు శాతంను కేటాయించారని పేర్కొన్నారు. అయితే పలు మార్లు తమ కార్యాలయానికి వినతిపత్రాలు సమర్పించినా నేటికి దివ్యాంగులకు కేటాయించిన షాపులను భర్తీ చేయలేదు. పదేపదే దివ్యాంగులను అనుమానిస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా నగరపాలక సంస్థ కార్యాలయ అధికారులు దివ్యాంగులకు కేటాయించిన మున్సిపల్ షాపులను వెంటనే భర్తీ చేయాలని కోరుతున్నా మన్నారు. మున్సిపాల్ షాపింగ్ కాంప్లెక్స్ లను దివ్యాంగుల రిజర్వేషన్ ప్రకారం అమలు పరిచే విధంగా చర్యలు తీసుకోవాలని కమీషనర్‌ను కోరామన్నారు. ఇప్పటి వరకు దివ్యాంగుల కోటాలో షాపులు అనుభవి స్తున్న సకలాంగులను తొలగించి వెంటనే దివ్యాంగులకు మున్సిపల్ షాపులను కేటాయించాలని విన్నవిం చామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సయ్యద్, ఎస్.దాన్‌భాష, రామబ్రహ్మం, జబ్బార్, షేర్ అలీ, మాలకొండయ్య తదితరులు కలిసిన వారిలో ఉన్నారు.

## కందుకూరులో వైసిపి అవినీతి హద్దులు దాటింది



**కందుకూరు,సెప్టెంటర్4,ప్రభాతవార్త** కందుకూరు నియోజకవర్గంలో శాసనసభ్యులు మానుగుంట మహీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న అవినీతికి అంతులేకుండా పోయిందని నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి ఇంటూరి నాగేశ్వరరావు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీపై కందుకూరులోని టిడిపి కార్యాలయంలో సోమవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు.నియోజకవర్గంలోని మండలపార్టీ అధ్యక్షులు,క్లస్టర్ ఇంచార్జ్‌లు,యూనిట్ ఇంచార్జ్‌లు,బూత్ లెవెల్ ఏజెంట్లు శిక్షణకు హాజరైయ్యారు.ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ నాలుగేళ్లుగా అభివృదికథ పూర్తిగా నిలిచిపోయిందని,ప్రస్తుతం అరకొరగా జరుగుతున్న పనుల్లో వైసీపీ నేతలు భారీగా అవినీతికి పాల్పడుతు న్నారని మండిపడ్డారు.ఒకపక్క ఇసుక,మరోవైపు మట్టి దోచుకుంటూ రోడ్ల పనులను నాసిరకంగా చేస్తూ అందినకాడికి దోచుకుంటున్నారని ఆరోపించారు.వైసీపీ నేతల అక్రమాలను ఇప్పటికే సాక్ష్యాధారాలతో సహా బయటపెడతామని,ఇక నుంచి వారి భాగోతాన్ని సోషన్ మీడియా ద్వారా ప్రజలకు విస్త్రతంగా తెలియజేస్తామని అన్నారు.ఇటీవల కొత్తగా ఫించన్లు మంజూరు కాగా,తమకు అనుకూలంగా ఉండే పని అయితే ఫించన్లు ఇస్తామంటూ బెదిరిస్తున్నారని నాగేశ్వరరావు తెలిపారు.ఐటిడిపి జిల్లా అధ్యక్షులు షేక్ రసూల్,ట్రైనర్ ప్రశాంత్,నియోజకవర్గ ఐటిడిపి కోఆర్డినేటర్ షేక్.మున్నా,కార్యక్రమంపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో కందుకూరు పట్టణ,మండల పార్టీల అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు,నార్నె రోశయ్య,జనిగర్ల నాగరాజు,వేముల గోపాల్‌రావు,మాదాల లక్ష్మీనరసింహం,పోల్ మేనేజ్మెంట్ కోఆర్డిటనేటర్‌నాదెళ్ల వెంకట సుబ్బారావు,క్లస్టర్ ఇంచార్జ్‌లు కాకుమాని హర్ష,ఘట్టమనేని లక్ష్మీనరసింహం,బొద్దులూరి కొండలరావు,గొంది నర్సింగరావు,చిలకపాటి మధు,వడ్డేళ్ల రవిచంద్ర, ఉమ్మనేని సుబ్బారావు,బెల్లం కృష్ణమోహన్,పోలుబోయిన శ్రీను,సుదర్శి శ్రీనివాసులు,రాష్ట్ర కమిటీ నాయకులు షేక్.రఫీ,చదలవాడ కొండయ్య,కూనం నరేంద్ర,నెల్లూరు పార్లమెంట్ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే తదితరులు పాల్గొన్నారు.

## పార్టీలకు అతీతంగా దేశంలో సంక్షేమ పథకాలను అందిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి



**కొడవలూరు సెప్టెంబర్ 4 ప్రభాతవార్త:** పార్టీలకు అతీతంగా దేశంలో సంక్షేమ పథకాలను అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అని పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. ప్రజల గుండెల్లో నిలిచిపోయే వ్యక్తి జగన్మోహన్‌రెడ్డి అని పార్లమెంట్‌సభ్యులు బీదా మస్తాన్‌రావు తెలిపారు. నవరత్నాలలో భాగంగా కొడవలూరు మండలం లోని 24 గ్రామాలకు గాను 321 లబ్ధిదారులకు కొత్తగా పెన్షన్ మంజూరైనది, ఎన్షన్‌దారులకు పెన్షన్ పంపిణి కార్యక్రమాన్ని కొడవలూరు మండలంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో సోమవారం కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి నాయకత్వంలో, డీసీఎమ్మెస్ చైర్మన్ వీరి చలపతిరావు అధ్యక్షతనాన, మండల వైసీపీ నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, బీదా మస్తాన్‌రావువిచ్చేశారు.ఈ సందర్భంగా వారి చేతుల మీదగా ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి పింఛన్లదారులకు పింఛన్లు ఇప్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ .జగన్ అంటే ఒక నమ్మకం, భరోసా, గుండెధైర్యం అని వెల్లడించారు. రాష్ట్ర ప్రజలు బాగుండాలి అని అడగకుండా మన బ్యాంకు ఖాతాలలో సంక్షేమ పథకాలకు సంబంధించిన నగదును, పార్టీలకు అతీతంగా ముఖ్యమంత్రి జగన్మో హన్‌రెడ్డి వేస్తునందుకు మనమందరం కచ్చితంగా ఓటువేసుకుని గెలిపించుకోవాలి అన్నారు. దేశంలో ఎక్కడలేని విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి లబ్ధిదారుల ఖాతాలో నగదు మొత్తాలు వేస్తూన్నారు ఇది ఒక విచిత్రం అని పేర్కొన్నారు. కాబట్టి ప్రతి ఒక్కరు ఇది గమనించి ముఖ్యమంత్రిని తిరిగి ముఖ్యమంత్రిగా గెలిపించాలి, కొవూరు నియోజకవర్గంలో ఎమ్మెలే ప్రసన్నకుమార్‌రెడ్డిని ఎమ్మెలేగా నిలబెట్టాలి, నన్ను పార్లమెంట్ ఎన్నికలలో గెలిపించాలి అని విజ్ఞప్తి చేశారు. అనతరం పార్లమెంట్ సభ్లులు బీదా మస్తాన్‌రావు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో వేరేవారికి నూతనంగా పింఛన్లు అందించాలంటే ప్రస్తుం తీసుకుంటున్న వ్యక్తి మరణిస్తే తప్పా కొత్తగా వచ్చే పరిస్థితి ఉండేది కాదు అని పేర్కొన్నారు. కానీ ప్రతి అర్హులైన ప్రజలకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అందిస్తున్నారు అని వెల్లడించారు. గత ప్రభుత్వంలో పించ్ఛన్లతో పేలిస్తే, ఇప్పటి ప్రభుత్వం ఐదు వంతులు ఎక్కవ మందికి ఇస్తున్నారు అని తెలిపారు. ఇది ప్రజలు గమనించాలి అన్నారు. పేదవారికి కార్పోరేట్ వైద్యం అందుతుందంటే అది జగన్మోహన్‌రెడ్డి అని అన్నారు. బీసీలకు, మైనార్టీలకు, ఎసీ, ఎటీలకు పెద పీట వేసి గొప్ప వ్యక్తి జగన్మోహన్‌రెడ్డి అని తెలిపారు. మండల కన్వీనర్ గంధం వెంకటశేషయ్య, మండల నాయకులు కరిముల్లా, ఇసనాక సునీల్‌రెడ్డి, రంగారెడ్డి స్తానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు మరియు అధికారులు, సచివాలలయం సిబ్బంది, వాలంటీర్లు, పింఛన్‌దారులు పాల్గొన్నారు.